ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 27 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 229 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

**టాటా గ్రూప్సంస్థల ద్వారా కల్పనకు నిశ్చయం**

**టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్**

ముంబయి,డిసెంబర్26(ప్రజాజ్యోతి): రాబోయే ఐదేళ్లలో టాటా గ్రూప్సంస్థల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని టాటా గ్రూప్ ఛైర్మన్

మిగతా1 2లో..

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని

మిగతా 2లో..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. అస్వస్థతతో గురువారం సాయంత్రం ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ ప్రకటన

మిగతా 2లో..



## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు

మిగతా 2లో..



# శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

**అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే**

## బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు

## సినీ పరిశ్రమకు అండగా ప్రభుత్వం

శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు.



- అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటాం
- స్పష్టంచేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మనమంతా కలిసి పనిచేద్దాం రండి..
- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల సమావేశం
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు. కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మిగతా 2లో..

# ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం పోతోంది

- దానికి మోదీ సర్కారే కారణం
- తుదిశ్వాస వరకు మా పోరాటం ఆగదు
- ప్రమాదంలో మహాత్మాగాంధీ వారసత్వం
- పరోక్షంగా బిజెపి, ఆర్‌ఎస్‌లపై సోనియా ధ్వజం
- రాజ్యాంగ సంస్థలను గుప్పట్లో పెట్టుకున్నారన్న ఖర్గే
- గాంధీ హంతకులను కీర్తించారు : సోనియా గాంధీ
- బెళగావిలో సిడబ్ల్యుసి సమావేశాలు ప్రారంభం




బెంగళూరు,డిసెంబర్26(ప్రజాజ్యోతి): మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో

మిగతా 2లో..

## గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్

గ్రూప్–1 ఫలితాలపై పిటిషన్ కొట్టివేత




హైదరాబాద్,డిసెంబర్26(ప్రజాజ్యోతి): గ్రూప్ –1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్–1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్–1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్–1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్–1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పలు అవాంతరాలను కోర్టుల ద్వారా అధిగమించిన అనంతరం అక్టోబర్ 2–27 తేదీల మధ్య గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే.

మిగతా 12లో..

# ఆత్మహత్యలా?.. హత్యలా..!?

## ముగ్గురి మృతి వెనుక నిజాలేంటి?

- కామారెడ్డి జిల్లాలో ఆత్మహత్యల కలకలం
- ఎస్ఐ తో సహా మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య
- సొసైటీ జూనియర్ అసిస్టెంట్ కూడా ఆత్మహత్య?
- రెండు రోజులుగా బిక్కనూరు ఎస్సై అదృశ్యం?
- సాంకేతిక పరిజ్ఞానంతో ఘటనాస్థలానికి పోలీసులు
- అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద ఆనవాళ్లు గుర్తింపు
- చెరువులో ముగ్గురి మృతదేహాలు నిర్ధారణ
- బోటు, గజ ఈతగాళ్ళ సాయంతో మృతదేహాల వెలికితీత
- ఎస్సై, మహిళా కానిస్టేబుల్ మధ్య ప్రేమ వ్యవహారమే కారణమా?
- ముగ్గురి ఆత్మహత్యలపై అనేక అనుమానాలు
- పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన పోలీసులు
- విచారణ తరువాతే నిజాలు నిగ్గుతేలే అవకాశం

కామారెడ్డి బ్యూరో ,డిసెంబర్ 25( ప్రజా జ్యోతి), కామారెడ్డి జిల్లాలో ఒక ఎస్సై,మహిళా కానిస్టేబుల్, ప్రేమ వ్యవహారమే ఓఎస్ఐ, ఓ మహిళ కానిస్టేబుల్, తోపాటు ఆపరేటర్ ఆత్మ హత్య ఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపింది. కామారెడ్డి జిల్లా బిక్కనూరు ఎస్సైగా పనిచేస్తున్న సాయికుమార్(31) బీబీపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతి(30) బీబీపేట సొసైటీలో ఆపరేటర్ గా పనిచేస్తున్న నిఖిల్(28) ఎస్ఎస్ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి

మిగతా 2లో..



## చలితో ఉత్తరాది గజగజ

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**రోడ్లపై మంచు దుప్పటి..**

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది.

మిగతా 12లో..

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య

మిగతా 12లో..

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

**దురుసుగా ప్రవర్తించారంటూ కేసు నమోదు**

**ఎర్రోళ్లను వెంటనే విడుదల చేయాలి**

**ఇంట్లోకి చొరబడి ఎందుకు అరెస్ట్ చేశారు**

**బిఆర్ఎస్ నేతలు పల్లె, కేతిరెడ్డిల విమర్శ**

హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):



బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి !

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్దిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చు..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం పోతోంది



కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్ర్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యం÷-ర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్దాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్దాంతాలు, బీఆర్ అంబేడ్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఉద్దేశించి సందేశం పంపిన మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మహాత్మాగాంధీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నవారు మహాత్ముడి వారసత్వం, సిద్ధాంతాలను ప్రమాదంలో పడేశారని ఆమె ఆరోపించారు. వాటిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు దేశ స్వాతంత్ర్యం కోసం ఏనాడూ పోరాడలేదన్న ఆమె మహాత్మాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని పేర్కొన్నారు. ఆయా సంస్థలు అప్పటి వాతావరణాన్ని కలుషితం చేయడం వల్లే గాంధీజీ హత్యకు దారితీసిందన్నారు. పైగా గాంధీ హంతకులను కీర్తించారని విమర్శించారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఆత్మహత్యలా?.. హత్యలా..!?

పెద్ద చెరువులో పడి మృతి చెందారు. ఎస్సై సాయికుమార్ కారు తోపాటు సెల్ ఫోన్లు లభించాయి. బోటు సాయంతో గజ ఈత గాళ్లు వెలికి తీశారు. ఎస్సై, మహిళా కానిస్టేబుల్ మధ్య ప్రేమ వ్యవహారం లో తలెత్తిన సమస్య తోనే ఆత్మహత్య ఘటన జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి? ఎస్సైతో పాటు ఆపరేటర్ కారులో రాగ మహిళా కానిస్టేబుల్ శృతి ఒంటరిగా వచ్చిందా లేక వారితో వచ్చిందా అనేది తెలియాల్సి ఉంది. శృతి ఆత్మహత్య గురించి ఎస్సై సాయికుమార్ కు ముందే చెప్పినట్లు సంఘటన తీరును బట్టి తెలుస్తుంది. శృతి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి దూకడంతోనే ఆమెను రక్షించేందుకు వెళ్లిన ఎస్సై సాయికుమార్ తో పాటు ఆపరేటర్ రక్షించేందుకు వెళ్లి మృతి చెందినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా ఎస్సై ,మహిళా కానిస్టేబుల్ లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది? రెండు రోజులుగా పోలీసులు మృతుల ఫోన్లు ట్రే స్సింగ్ కోసం ప్రయత్నించగా బుధవారం రాత్రి సిగ్నల్ ఎక్కడ అగాయని చూడగా అడ్డూరెల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై మూడు సెల్ ఫోన్లు లభించడంతో పాటు చెప్పులు, ఎస్సై సాయికుమార్ కారు లభించినట్లు తెలుస్తుంది. ఈ విషయం ఎస్పీ సింధు శర్మకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పెద్ద చెరువు కావడంతో పాటు నీరు నిండుగా ఉండడంతో మృత దేహాలను వెతికెందుకు గజాయితగాలను తెప్పించారు. బోటు సాయంతో శవాలను తీశారు. సంఘటన స్థలంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు, సిఐలు రామన్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుండి గురువారం కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించి పోస్టుమార్టం నిర్వహించేంతవరకు అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి దగ్గరుండి పోస్టుమార్టం నిర్వహించి అంబులెన్స్లో ఆయా స్వగ్రామాలకు మృతదేహాలను తరలించేంతవరకు అడిషనల్ ఎస్పి నరసింహారెడ్డి ఆసుపత్రులో ఉన్నారు. మృతుల కుటుంబాల రోదన వర్ణనాతీతం!



ఆత్మహత్యల సంఘటన బాధాకరం

**ఆత్మహత్యలకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేం**

**పూర్తిగా విచారించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నిర్ధారిస్తాం**

**కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ వివరణ**

మరోవైపు ఎస్సై, కానిస్టేబుల్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య సంఘటన బాధాకరమని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు.కా ఎస్పీ సింధు శర్మ ఘటన స్థలానికి చేరుకొని ముగ్గురి ఆత్మ హత్యల పై ఆరా తీస్తున్నారు. బుధవారం రాత్రి శృతి, నిఖిల్ మృతదేహాలను చెరువుల నుండి తీసినప్పటికీ, ఎస్సై సాయికుమార్ మృతదేహం ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం గజ ఈతగాలతో గాలించగా శవం లభ్యమైంది. అనంతరం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం ముగ్గురు మృతదేహాలను తరలించారు. ఆసుపత్రిలో శవాన్ని పరిశీలించిన ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, ఆత్మహత్యలకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేమని పూర్తిగా విచారించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తెలుపుతామని అన్నారు.బిక్కనూర్ ఎస్సై సాయి కుమార్, కానిస్టేబుల్ శ్రుతి, జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ ఆత్మహత్యల పై జిల్లా ఎస్పీ సింధు శర్మ స్పందించారు. ముగ్గురి ఆత్మహత్య అనుకోని ఘటనగా తెలిపారు. బుధవారం సాయంత్రం నుంచి ముగ్గురు కనిపించడం లేదని తెలిసినప్పటి నుంచి ఫోన్ ట్రేసింగ్ ద్వారా గుర్తించామన్నారు. రాత్రి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమవగా గురువారం ఉదయం ఎస్సై మృతదేహం లభించిందన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేమన్నారు.పోస్టుమార్టం నివేదిక ఆధారంగా వివరాలు వెల్లడిస్తామన్నారు. కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరిస్తామన్నారు. మరోవైపు ఎస్సై సాయి కుమార్, కానిస్టేబుల్ శ్రుతి, జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ మృతదేహాలకు జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం గురువారం మధ్యాహ్నం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సింధూశర్మ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. తయారీ రంగంలో త్వరలో భారత్‌లో స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాటరీలు, సెమీ కండక్టర్లు, విద్యుత్ వాహనాలు, సోలార్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు 2024 సంవత్సరాన్ని అనూహ్య సంవత్సరంగా మార్చేశాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ ఇయర్ ఎండ్ నోట్‌ను విడుదల చేశారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా, రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇవి ప్రపంచ స్థూల ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చి వేశాయన్నారు. ఉక్రెయిన్, గాజా, సూడన్‌లో నెలకొన్న యద్ధ వాతావరణం, బంగ్లాదేశ్, దక్షిణ కొరియాలో ప్రజా ఆందోళనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. భవిష్యత్‌లోనూ ఇమ్మిగ్రేషన్, టెక్నాలజీ, ప్రపంచ వాణిజ్యం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురుకానున్నాయని పరోక్షంగా ట్రంప్ పాలన గురించి ప్రస్తావించారు. వయో భారంతో అక్టోబర్ 9న దూరమైన రతన్ టాటా గురించీ తన లేఖలో ప్రస్తావించారు. తనదైన వ్యక్తిత్వం, దూరదృష్టి, వ్యూహాలతో టాటా గ్రూప్ వ్యాపార నమూనాను సమూలంగా మార్చివేసిన రతన్ టాటా ఈ ఏడాదే దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. వ్యక్తిగతంగా తాను ఓ మార్గదర్శకుడిని కోల్పోయానంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా 2024లో గ్రూప్ సాధించిన ఘనతలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి

పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



విడుదల చేసింది. పలువురు ప్రముఖులు ఎయిమ్స్‌కు చేరుకుంటున్నారు. ఇప్పటికే బీజేపీ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎయిమ్స్‌కు చేరుకున్నారు. మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను ఓపెన్ చేశారు. యూపీఏ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా సేవలందించారు. ఆయన హయాంలో ఆర్థిక పరంగా భారత్ మంచి విజయాలు సాధించింది. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ సింగ్ ఒకరిగా నిలిచారు.

# శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు



తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం.

## కేయూ డిగ్రీ రీఅడ్మిషన్ కోసం సంప్రదించగలరు

### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్య అభ్యసించి, మధ్యలో విద్యా సంవత్సరం పూర్తి చేయకుండా ఉన్నటువంటి విద్యార్థులు 2, 4, 6వ సెమిస్టర్లలో రీ అడ్మిషన్ పొందడానికి సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. ఈ మేరకు కళాశాలలోని




పరీక్షల విభాగం వారిని సంప్రదించి జనవరి 3వ తేదీ లోపల కళాశాలలో ప్రాసెసింగ్ చేసుకొని కాకతీయ విశ్వవిద్యాలయ రీ అడ్మిషన్ అనుమతి పొంది విద్యను కొనసాగించగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని పరీక్షల విభాగం కోఆర్డినేటర్ రేష్మ గారిని సంప్రదించగలరని పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ విద్యను మధ్యలోనే ఆపేసిన విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని చెప్పారు. సంబంధిత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్సీ దండే విఠల్ కి వినతి

**ప్రజాజ్యోతి న్యూస్:(కాఘజ్ నగర్ రూరల్ )**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే.విట్టల్ ను



కలిసి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ కొరకు సహకరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ వారు మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణ మున్సిపాలిటీకి ప్రెస్ క్లబ్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు భవన నిర్మాణం కోసం నిధులు సమకూర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వద్దుల.వెంకన్న రతన్, ఈర్ల సతీష్, నవకాంత్ అహ్మద్ పాషా, నిరంజన్, మమ్మద్ ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.

## కవ్వాల్ అభయారణ్యంలో 4,5 తేదీలలో బర్డ్ వాక్!!

**జన్నారం, ప్రజా జ్యోతి న్యూస్, డిసెంబర్ 26:**



జన్నారం మండలం లోని కవ్వాల్ అభయారణ్యంలో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించనున్నామని జన్నారం అటవీ శాఖ ఇంచార్జ్ ఎస్ఆర్ఎ సుష్మారావు తెలిపారు. గురువారం ఉదయం ఆమె మాట్లాడుతూ మండలంలోని జన్నారం, ఇందన్ పల్లి అటవీ రేంజ్ పరిధిలో జనవరి 4, 5 తేదీలలో పలు ప్రదేశాలలో బర్డ్ వాక్ ను మరోమారు నిర్వహిస్తామన్నారు. ఇందులో పాల్గొనదలచినవారు రూ.రెండు వేల రూపాయలు ఫీజు చెల్లించి మెంబర్ షిప్ పొందగలరని తెలిపారు. అలాగే పూర్తి వివరాల కోసం ఎఫ్ ఆర్ ఓ ఇంధనపెల్లి, ఎఫ్ ఆర్ ఓ జన్నారం, ఎఫ్ బి ఓ కిష్టాపూర్ లను సంప్రదించాలన్నారు.

## ప్రతిరైతు రబీ పంట సాగు భూమికి నీరు అందిస్తాం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
రబీ పంటకు ప్రతి రైతుకు సా గునీరు అందిస్తామని ఖానా పూర్ నియోజకవర్గ శాసన స



భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తెలి పారు. గురువారం కడెం మండ ల కేంద్రంలోని రైతు వేదిక భవ నంలో ఖానాపూర్, కడెం, ద స్తురాబాద్, జన్నారం రైతులతో రబీ సాగునీటి సరఫరాపై ఇరిగే షన్ శాఖ అధికారుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమ మే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గత పదేళ్ల పాల నలో కడెం ప్రాజెక్టు మరమ్మ త్తులకు చిల్లిగవ్వ ఇవ్వలేదని, దాని కారణంగా రైతులు తీవ్రం గా నష్టపోయారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏ ర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జి ల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్ర త్యేక శ్రద్ధ చూపి కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రూ 9 కోట్ల 46 లక్షలు మంజూరు చేసిందని, ఇప్పుడు ప్రాజెక్టు సురక్షితంగా ఉందని అన్నారు. ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం రైతుల పంట సాగుకు నిరందిం చేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. జనవరి 5వ తే దీ నుండి నీటిని విడుదల చే స్తామని ప్రకటించారు. కొందరు మూరు లు ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని ప్రజ ల్లో తీసుకెళ్తున్నారని, ప్రజలే వరు అలాంటి తప్పుడు మాట లను, అపోహలను నమ్మకూడ దని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ అధికారు లు డిఈ నవీన్, జె ఈ లు ని తిన్, విశాల్, మురళి కృష్ణ, శ్రా వణి ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు సతీశ్ రె డ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్, రమేష్ వర్మ, తుమ్మల మల్లేష్, పడిగెల భూషణ్, రెంకాల శ్రీని వాస్, వెంకటేష్, ఆకుల లచ్చ న్న, బొడ్డు గంగన్న, కాంగ్రెస్ పా ర్టీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి)**
రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో పాల్గొనడానికి ప్రథమ స్థానంలో నిలిచిన



జిల్లా క్రీడాకారులు యన్.టీ.ఆర్ మిని స్టేడియం నుండి హైదారాబాద్, హనుమకొండ లో నిర్వహించే క్రీడా పోటీలకు వెళ్లారు. ఈ బస్సులను జిల్లా యువజన, క్రీడల అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేటా సెక్రెటరీ భోజన్న, యస్.జి.ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడిలు భూమన్న, శ్రీనివాస్,అంబాజీ, ప్రేమలత, అన్నపూర్ణ పి.ఈ.టీలు పీడీలు క్రీడాకారులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## దాతల కోరికపై అమ్మ బడి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం గురువారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ



ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని శాశ్వత గుప్తాదాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 304వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా



సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య,గన్నేవరం తిరుమల చారి,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా బాక్సింగ్ డే సెలబ్రేషన్స్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కాగజ్‌నగర్ టౌన్ సీఐ రాజేంద్ర ప్రసాద్

**కాగజునగర్ టౌన్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ఎఫ్ కాలనీలో ముత్తు మెమోరియల్



బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాక్సింగ్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాగజ్ నగర్ టౌన్ సిఐ పీ. రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన బాక్సర్ లకు సీఐ చేతుల మీదగా అవార్డులు, బహుమతులను అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. బాక్సింగ్ నేర్చుకోవడం వలన శరీర దారుఢ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరిగి మనోనిబ్బరం, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. అనంతరం ముత్తు బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు వేముర్ల మధు,



సభ్యులు సీఐ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ శివకుమార్ నాయర్, ప్రధాన కార్యదర్శి మధురై శేఖర్ మాస్టర్, కోశాధికారి రమాకాంత్ యాదవ్, ఉపాధ్యక్షుడు జయేందర్, ప్రొఫెసర్ మిస్ వాలెంటెనా, జాకీర్, కౌన్సిలర్ లలిత్, క్రీడాకారుడు జిబ్బిబాయి, చెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ అవిర్భావ దినోత్సవ వేడుకలు

### త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ,కలవెన శంకర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి)**
భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ లిజిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండాను



ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శు భాకాంక్షలు ఈనెల 30వ తేదీన నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయగలరు త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడతామని అన్నారు,బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగధనులతో నిండిన వారసత్వాన్ని పోరాటాన్ని పునికిపుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగదేశాలకు అతీతంగా కుల మతాలకు ప్రాంతాలకు



అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఖలిందర్ అలీ ఖాన్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్, లింగం రవి జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, దేవి పోచన్న, మిరియాల రాజేశ్వరరావు, కుంచాల శంకరయ్య,దొడ్డిపట్ల రవీందర్, మొగిలి లక్ష్మణ్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు పూజారి రామన్న, అచ్చ హరీష్, నరసింగం, మారపల్లి రవి, మామిడాల సత్తయ్య, కనుక లక్ష్మి, నర్సింగరావు, రాయమల్లు, కంచెం పోషం, తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న గుడి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**



నిర్మల్ జిల్లా మామడ మండలం పరిమండల్ గ్రామంలో భీమన్న గుడి ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, రాజ రెడ్డి, మల్లేష్, సురేష్ తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్సు డిపో బోయివాడ సమీపంలో గల గురుద్వారలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సిక్కుల పదవ గురువైన గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్ లకు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్య సాహసాలు, త్యాగానికి గుర్తుగా వీర్ బాల్ దివాస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిక్కులతో పాటు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికే ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి)**
గ్రామాల్లో నెలకొన్న సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం దశల వా రీగా పరిష్కరిస్తోందని ఖానా పూర్ నియోజకవర్గ శాసన స భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పే ర్కొన్నారు. గురువారం ఆది లాబాద్ జిల్లా ఉట్నూర్





మం డలం లోని వేణు నగర్ కాలని లో రూ 34 లక్షలతో,అదే విధం గా లక్కారం గ్రామంలో రూ20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రె నేజీ పనులకు భూమి పూజ చే సి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రా ష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృ షి చేస్తోందన్నారు. గ్రామాల రూపు రేఖలను మార్చడానికి ప్రభుత్వం ముందడుగు వేసిం దని, సమస్యలు ఉన్న ప్రతి చో ట అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతోందని తెలి పారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపా యాలను కల్పించడమే లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యే య మన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ స్యలను పరిష్కరించాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్

### సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు మద్దతు గా తుడుందెబ్బ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):**
తమ సమస్యలు పరిష్కరించా లని సమ్మె నిర్వహిస్తున్న సమ గ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యావ్యవస్థ పూర్తిగా కుంటు పడి పోయిందని అన్నారు. తె లంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగు లు తమ



పరిష్కరించాలని తె లంగాణ రాష్ట్ర కోకన్వీనర్ గో డెం గణేష్ డిమాండ్ చేశారు.తుడుం దెబ్బ ఇంద్రవెల్లి మం డల కమిటీ ఆధ్వర్యంలో సమ గ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యా యమైన సమస్యల పరిష్కారం కోసం గత 17, రోజులుగా స మ్మెను కొనసాగిస్తున్న సంద ర్భంగా ఆదివాసి హక్కుల పో రాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో గురువారం సం పూర్ణంగా మద్దతు తెలపుతు న్యాయమైన డిమాండ్ల పరి ష్కారం కొరకు తుడుందెబ్బ ఆ ధ్వర్యంలో ముత్నూర్ నుండి అమర వీరుల స్తూపం రగల్ జెండా ఇంద్రవెల్లి వరకు మహా పాద యాత్ర భారీ ర్యాలీ నిర్వ హించి అమర వీరుల స్తూపం చేరుకొని అమరవీరులకు ఘ నంగా నివాళులర్పించారు. తదనంతరం సమగ్ర శిక్ష ఉద్యో గులను ఉద్దేశిస్తూ ఆదివాసి హ క్కుల పోరాట సమితి (తు దుందెబ్బ) రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూతెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగు లు న్యాయ మైన డిమాం డ్ల ను తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వెంటనే స్పందించి పరి ష్కరించాలని డిమాండ్ చేశా రు. గత ఏడాది సెప్టెంబర్ 13 వరంగల్ ధర్నా పాయింట్ లో చేసిన వాగ్దానాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట నిలుపు కోవా ల ని తుడుందెబ్బ తరుపున విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. వా రి న్యాయమైన డిమాండ్ లను వేంటనే పరిష్కరించి ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనారిటీ ఓ బి సి, విద్యార్థిని విద్యార్థులను ఆ దుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశాల వారి గా విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులతో పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు చేపడతామ ని హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని స్పందించి విద్యార్థినీ విద్యార్థు లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో తుడుందెబ్బ జిల్లా అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు పేందుర్ దాదిరావు, వేట్టి మనోజ్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ప్రజా ప్రభుత్వం ఏర్పడింద ని



సంబరపడినామని కానీ ఈరోజు చూసినట్లయితే రా ష్ట్రంలో ఎంతో నిర్మాణతంగా బలోపేతం కావలసిన విద్య వ్యవస్థలోనే ఇంత పెద్ద నిర్ల క్ష్యం జరుగుతున్నా ప్రభుత్వం, పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం శోచనీయమని, ఆది వాసి దళిత బహుజన విద్యార్థి ని విద్యార్థులకు నాణ్యమైన వి ద్యనందిస్తున్న ఎస్ ఎస్ ఎ వి ద్యా వ్యవస్థను ప్రభుత్వం ఆ గం చేస్తుందని మేం భావిస్తు న్నామని అన్నారు. ఒక పక్షాన నేమో ఆదివాసి దళిత బహుజ నల ప్రభుత్వమని, ఇది తెలం గాణ రాష్ట్రంలో ప్రజల ప్రభు త్వం అని గొప్పలు చెప్పినట్టు ఏం జరుగు తలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబిసి, మైనా రిటీల విద్యార్థిని విద్యార్థులకు మారుమూల ప్రాంతాలలో నా ణ్యమైన విద్యను అందిస్తున్న ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలలో విద్యాబోధన అం దిస్తున్న సి ఆర్ టి లు, వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం ఇచ్చిన హామీ మేర కు వెంటనే పరిష్కారం చేయా లనీ డిమాండ్ చేశారు. లేని యెడల పిల్లల భవిష్యత్తు తోని చలగాటమాడితే ఇక ఈ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న ఈ మొండి వైఖరిని చూస్తూ ఊరు కోమని, తాము కూడా రాజ్యాం గబద్ధంగా న్యాయ బద్ధంగా భా రీ ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని ఈ సం దర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వానికి హెచ్చరిక జారీ చే శారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్, పేందుర్ దాదిరావు జిల్లా అధ్యక్షులు, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గేడం భారత్ జిల్లా ప్రచార కార్యదర్శి,గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉయిక ఇంద్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సోయం లలి తా బాయి మహిళా సంఘం డి విజన్ అధ్యక్షురాలు, ఆత్రం భు జంగరావు రైతు సంఘం డివి జన్ అధ్యక్షుడు, పుర్క చిత్రు, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు జున్నక్ భారత్, ఇంద్రవెల్లి మం దల గౌరవాధ్యక్షులు దుర్వా జుగది రావు, రైతు సంఘం డి విజన్ అధ్యక్షుడు తొడసం ప్ర కాష్, ఉపాధ్యక్షులు పుస్నాక్ నాగోరావు,ఆదివాసి నాయకు లు సోయాం మురారి, కొమర గోవిందురావు, ఆదివాసి నా యకులు, ఎస్ ఎస్ ఎ ఉ ద్యో గులు తదితరులు పాల్గొన్నా రు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 26:**
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామ రవి ఆహ్వానం మేరకు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్.సోమనాద్రి. బుధవారంరోజు ఆలంపూర్ తిమ్మాపురం గ్రామంలో క్రిస్మస్ వేడుకలకు హాజరై.ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులుతో కలిసి కేక్ కటింగ్ చేసిన అనంతరం వారుమాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్.తిమ్మాపురం మాజీ సర్పంచ్ శివుడు. తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ నగేష్.మంద యోహాను.పబుల్ రాజు,కె.బీచుపల్లి,మెస్త్రి బీసన్న పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ క్రీడలకు మార్చాల విద్యార్థి ఎంపిక



**కల్వకుర్తి, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి):**
జనగామ జిల్లాలో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల క్రీడాకారుడు విష్ణు పదవ తరగతి విద్యార్థి ఎన్నికయ్యాడు ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి కబడ్డీ చాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు తరఫున పాల్గొంటున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్ తెలిపారు మా పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల క్రీడాకారునికి అభినందనలుతెలియజేశారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం ను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**
అనారోగ్యంతో పంజాగుట్టలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ



మంద జగన్నాథం ను పరామర్శించారు మాజీ మంత్రి మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ చర్లకొల లక్ష్మారెడ్డి జగన్నాథంకు అందిస్తున్న చికిత్సనుఆయన ఆరోగ్య పరిస్థితులను ప్రస్తుత కండిషన్ను ఆస్పత్రి వైద్యుడు గంగాధర్ ను అడిగి తెలుసుకున్నారు. మంద జగన్నాథం కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ఆయన త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో క్షేమంగా ఇంటికి రావాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ యువ నేత చింతోడు అభిమన్యు రెడ్డి తదితరులు ఉన్నారు.

## జడ్చర్లలో కేంద్రమంత్రి బండి సంజయ్ కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం

**జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట పర్యటనలో భాగంగా జడ్చర్ల మీదుగా వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు గురువారం జడ్చర్ల పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద బిజెపి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు పార్టీ శ్రేణులను చూసి మంత్రి కారు దిగారు మంత్రి బండి సంజయ్ తను కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జడ్చర్లకు చేరుకోవడంతో పార్టీ శ్రేణులు శాలువాలు పూలదండలతో సన్మానం చేపట్టారు. జడ్చర్ల మీదుగా తాను పాదయాత్ర చేసినప్పుడు జడ్చర్ల పార్టీ శ్రేణులు కార్యకర్తలు తన పాదయాత్రకు మద్దతుగా నిలిచి పాదయాత్ర విజయవంతం చేశారని బండి సంజయ్ గుర్తు చేశారు



నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు స్వాగతం పలికిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి బాలవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మిడ్జిల్ మండల బిజెపి అధ్యక్షుడు నరేందర్ ఊరుకొండ బిజెపి నాయకులు నిరంజన్ తదితరులు ఉన్నారు.

## విజయ ఆయిల్ మిల్ లో 300 వందల బస్తాలను దొంగలించిన గుర్తుతెలియ ని వ్యక్తులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 26:**ఎర్రవలి మండలం బీచుపల్లి నందు విజయ ఆయిల్ మిల్ లో పనిచేస్తున్న తిరుపతయ్య తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ ప్రభుత్వం వారు ఇట్టి మిల్లుకు ఆలౌట్ చేసిన సీఎంర్ ధాన్యంను




అందాదా 1,50,000/-(40%ఎస్త్ర%) బ్యాగులు నిల్వవుంచారు. వీటిని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి డెలివరీ చేసేవాని.అయితే మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న డి. తిరుపతయ్య అను వ్యక్తి తేదీ 25.12.2024 నాడు తెల్లవారుజామున 04:00 గంలకు ఫోన్ చేసి గోదాం యొక్క షేటర్ తెరుచుకొని ఉంది అని ఇటిక్యాల ఎస్ ఐ.వెంకటేష్ కి అందాదా 300 బ్యాగుల ధాన్యం కనిపించడం లేదు ఇట్టి ధాన్యని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారాని ఫోన్ ద్వారా తెలుపగ నేను వెళ్లి చూడగా 300 బస్తాలు కనపడలేదు అని తేదీ 25.12.2024 నాడు విజయ ఆయిల్ మిల్లులో సాయి గోపాల ఇండో టెక్ ప్లాంట్ ప్రోప్రేటర్ గా పనిచేస్తున్న డి.హరినాథ్ పి.ఎస్.నందు పిర్యాదు ఇవ్వగా ఎస్ ఐ.వెంకటేష్. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయనైనది.

# మఖ్తల్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,ఎంపీ డీకే అరుణ స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి రాయికోడ్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్, పల్లె దవఖానతో పాటు మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ తమ గ్రామానికి రావడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి శ్రేణులతో కార్యకర్తలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ శాలం, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎంపీ డీకే అరుణ,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ పిల్లలను ఊరి పేరు,మండలం, జిల్లా పేరు అడిగి వారితో జవాబు రాబట్టారు. సెంటర్ లో ఎంత మంది పిల్లలు ఉన్నారని, అందులో శ్యాం మ్యాం పిల్లలు ఎంతమంది అని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆట వస్తువులను చూశారు. పిల్లలికి ఇచ్చే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్ ను అడగడంతో ఫర్నీచర్ అవసరమని, నీటి సమస్య ఉందని టీచర్ తెలిపారు. అధికారులకు చెప్పి ఫర్నీచర్ ను సమకూర్చుతానని, నీటి సమస్యను పరిష్కారింప చేస్తామని ఆయన చెప్పారు. వంటగది శుభ్రంగా ఉ



ందని మెచ్చుకున్నారు. గర్భిణీలకు అందించే ఆహారం ఎలా ఉంటుందని ఆరా తీశారు. అక్కడే ఉన్న ఐదుగురు గర్భిణీలకు శ్రీమంతంలో భాగంగా పండ్లు, పసుపు, కుంకుమ,గాజుల కిట్టును అందజేశారు. ఇద్దరు చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. కిచెన్ గార్డెన్ లో ఏ ఏ కూరగాయలు పండిస్తారని అడిగారు. పూల మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని,రోజుకు ఎంతమంది రోగులు వస్తారని, ఎమర్జెన్సీ పెసెంట్లను ఎక్కడికీ రెఫర్ చేస్తారని అడిగి తెలుసుకున్నారు. మందులన్ని అందుబాటులో ఉన్నాయా? అన్ని రికార్డులు సక్రమంగా రాస్తున్నారా లేదా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ రోగులను 108 వాహనంలో మక్తల్, జిల్లా ఆసుపత్రికి తరలిస్తామని, రోజుకు 20 మంది దాకా రోగులు వస్తారని, అవసరమైన మదులన్ని ఉన్నాయని వైద్యుడు మంత్రికి తెలిపారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అక్కడే ఉన్న ఓ దివ్యాంగుడు కూడా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. చివరగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్ళి అక్కడ విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని? రోజూ మధ్యాహ్న భోజన%శీ% ఇలాగే పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో వంటగదిని నిర్మింప చేసి,గ్యాస్ స్టవ్ ను ప్రొవైడ్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే మీడియాతో మాట్లాడారు. వెనక బడిన ప్రాంతాలను కేంద్రం గుర్తించి వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దేశవ్యాప్తంగా 112 జిల్లాలలో 500 బ్లాక్ ల మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన జిల్లాలలోని గ్రామాల్లో కేంద్ర మంత్రులు పర్యటించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నాయా లేదని పర్యవేక్షిస్తారని ఆయన





తెలిపారు. అభివృద్ధి చెందిన మండలాలకు దీటుగా ఆయా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, ములుగు నారాయణపేట జిల్లాలలో 10 ఆస్పిరేషన్ బ్లాక్ లు ఉన్నాయన్నారు. గురువారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా, శుక్రవారం రాయచూర్, గద్వాల జోగులాంబ జిల్లాలో పర్యటిస్తున్నట్లు మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. నీతి అయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ నడుస్తుందని తెలిపారు. రాయికోడ్ గ్రామంలో అంగన్వాడి పిల్లలు, గర్భిణీలు, పాఠశాల విద్యార్థులతో మాట్లాడడం జరిగిందని ఏమైనా సమస్యలు ఉన్నాయా ? లేదా అని తెలుసుకోవడం జరిగిందన్నారు. 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడవ స్థానంలో ఉండే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వైద్య, విద్యాశాఖ అధికారులు, బిజెపి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ పరిశ్రమ దుర్మార్గాలపై విచారణ జరపాలి

- పర్యావరణ కాలుష్యం, పంటలు నాశనం
- స్థానికులకు ఉపాధి కరువు.. ఒకే కులం వారికి చేయూత
- బీసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.



గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని, చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని ఫిర్యాదు చేస్తే అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి ఫిబ్రవరి 28, 2024 న నోటీసులు జారీ చేశారన్నారు. నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉన్నప్పటికి స్నేహ కంపెనీ దౌర్జన్యంగా అధికంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డెడ్ స్టోరేజీలో కూడా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్లారని మండిపడ్డారు.

**పర్యావణానికి తూట్లు...**
అధికారుల అండదండలు ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోతుందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు. కావున ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసి వేయాలన్నారు. పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే కులం వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రమేష్ సాగర్, చాకలి రమేష్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, మ్యాదరి రాజు, దేవర శివ, కుర్వ నరసింహ, శాఖ కొండన్న, గండి చంద్రయ్య, మూలమల్ల రాములు, రాజేష్, బోయ వినయ్, బోయ దాసు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసానిచ్చింది

**- పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.**

**కోరుట్ల డిసెంబర్ 26, ప్రజాజ్యోతి ప్రతినిధి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు చర్యలు చేపట్టిందని వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలోని



జీ.ఎస్.గార్డెన్స్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ప్రారంభ మాస పత్రికలను వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఆర్డీవో ల ఆధ్వర్యంలో ట్రిబ్యునల్స్ ద్వారా నిరాదరణకు గురైన తల్లిదండ్రులైన వృద్ధుల కేసులను సత్వరంగా పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన పిల్లలు నిరాదరిస్తున్న సందర్భాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి సంఘ ప్రతినిధులు చేస్తున్న సేవలను ప్రభుత్వ విప్ అభినందించారు.
వృద్ధులైన తల్లిదండ్రుల్లో చైతన్యం కోసం హరి ఆశోక్ కుమార్ ప్రత్యేకంగా వారి అసోసియేషన్ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ పిలుపు మాస పత్రికను ప్రారంభించడము,అవగాహన సదస్సులు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షులు పి.హనుమంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ , పుప్పాల ప్రభాకర్,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడు ఎండి.మహమూద్,సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక క్షేత్రంగా పర్వతాపూర్

### కోటి రూపాయలతో మైసమ్మ దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
ప్రకృతి రమణీయమైన పర్వతాపూర్ అటవీ ప్రాంతంలో వెలసిన మహిమాన్విత మైసమ్మ దేవత ఆలయాన్ని ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం రోజు నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర పాలకవర్గం చైర్మన్ గా నియమితుడైన తిప్పిరెడ్డి జగన్మోహన్ రెడ్డితో పాటు మిగతా 13 మంది పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ మేరకు దేవాలయాన్ని తన సొంత నిధులు కోటి రూపాయలతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అటవీ శాఖ ఆధీనంలో ఉన్న భూమిలో సుమారు 5 ఎకరాలు కేంద్ర పర్యాటక శాఖ ద్వారా పొంది ఆలయానికి కేటాయింపజేసిన తర్వాత సంబంధిత పర్యాటక,దేవాదాయ శాఖల మంత్రులను ఆలయానికి ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో ముమ్మరంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆలయ పరిసరాలను అహ్లాదకరంగా తీర్చి దిద్దడంతో పాటు అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తాననితెలిపారు. అమ్మవారి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ఆ దేవత రుణం తీర్చుకోవడం కోసం ఆలయాన్ని అత్యంత శీఘ్రంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గతంలో ఆలయం పాలకవర్గ సభ్యులు పాల్పడిన అవినీతిని వెలికితీసి వారికి తగిన శిక్షలు పడే వరకు వదిలిపెట్టనని ఆయన హెచ్చరించారు.అవినీతి రహిత పాలనను అందించడమే తన ధ్యేయమని ఆయన అన్నారు. అంతేకాక బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న తర్వాత వచ్చే నూతన సంవత్సరం జనవరి నెలలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నియోజకవర్గంలో అవినీతికి పాల్పడిన వారి చిట్టా విప్పుతానని, అప్పుడు ఆ నాయకులే మాజీ ఎమ్మెల్యే దురాగతాలను అసహ్యించుకుంటారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకులందరికీ ఒకేసారి పదవులు ఇవ్వడం సాధ్యం కాదని, అందువల్ల దశల వారీగా వారికి పదవులు ఇస్తూ అందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి, బంగ్లా రవి, బుక్క వెంకటేశం, కృష్ణయ్య, ఆల్వాల్ రెడ్డి, ఖాజా మైనొద్దీన్, తుల్సిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఎస్‌యుఐ పోస్టర్లు ఆవిష్కరించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు

**మెట్ పల్లి, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి:**
పట్టణం లోని సుజిత్ రావు నివాసంలో జగిత్యాల జిల్లా




ఎన్.ఎస్.యు.ఐ అధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్లు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆవిష్కరణ చేయడం జరిగినది. సుజిత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తెలంగాణలో ఎన్.ఎస్.యు.ఐ ని బలపర్చాలని విద్యార్థుల సమస్యలకై స్పందించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు అందే మారుతి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్కుల విజయ్ పటేల్, ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోల్కం శివ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సమీర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజు, జాఫర్, మోక్షిత్, మణిదీప్ తదితులు పాల్గొన్నారు.

## సాధారణ వ్యక్తి నుండి జననేతగా ఎదిగిన నరేందర్ రెడ్డి

* మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు
* వృద్దులకు అరటి పండ్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ఇనుగుర్తి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ):** మండలంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు.అనంతరం వృద్దులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెళ్ళి సతీష్ మాట్లాడుతూ సంక్షేమానికి సంతకం వేం నరేందర్ రెడ్డి అంటూ కొనియాడారు.సాధారణ వ్యక్తి నుండి జననేతగా ఎదిగాడని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,బాబురావు,మండల మహిళా అధ్యక్షురాలు ఓర్రె కవిత,కొట్టం మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి భూక్య భద్రమ్మ మీటు నాయక్,భూక్య వెంకన్న,భూక్య జీవన్ తో పాటు వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భాదితున్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



**రాయపర్తి ,డిసెంబర్ 26, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, మండల పార్టీ నాయకులు మచ్చ సత్యం, ఆశ్రఫ్ పాషా, చిల్వేర్ సాయి గౌడ్, తాళ్లపెల్లి మల్లేష్ గౌడ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



**ఘనపూర్ ప్రజాజ్యోతి డిసెంబర్ 26** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. మొదట గణపతి నందీశ్వరునికి అనంతరం భవాని మాతకు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## భద్రాద్రి రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు



**ఘనపూర్ ప్రజాజ్యోతి డిసెంబర్ 26** ఘనపూర్ మండలం చెల్పూర్ గ్రామంలో శ్రీరామదాసు భక్తమండలి, రామదాసు తిరుపతి దంప తులు స్వయంగా పండించిన వడ్లు,భద్రాచలం రామయ్య కోటి గోటి తలంబ్రాలుగా ఒలిచే కార్యక్రమం.... ఈరోజు హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి గారిచే, కమ్యూనిటి హాల్లో పూజ చేయించి.... రామయ్య తలంబ్రాల వడ్లు ఒలవడం మొద లు పెట్టడం జరిగింది, అనుకోకుండా వర్షం పడడం, అందరం వర్షంలో తడుస్తూ ఊరేగింపుతో వడ్లు తేవడం,ఒలవడం మొదలు పెట్ట డం జరిగింది.....ఈ కార్యక్రమం చాలా బ్రహ్మాండంగా జరగడం సంతోషం వక్తపరిచారు అలాగే గుడి బండల్ దేవాలయంలో సంక్రాంతి తర్వాత కోటి గోటి తలంబ్రాల ప్రోగ్రామ్ ఒలవడం మొదలు పెడదాం అని పెద్దలు తెలిపారు .ఇట్టి అవకాశం కల్పించిన రామదాసు తిరుపతి &తిరుపతమ్మ కు ధన్యవాదములు తెల్పిన రామభక్తులు కాలనీ వాసులు.

## వృద్ధాఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

**ఘనపూర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 26** బీజేవైఎం రాష్ట్ర కళాశాలల కన్వీనర్ చిన్న కూతురు మంద హిమగ్న మొదటి పుట్టినరోజు సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని వృద్ధాశ్రయంలో అన్నదానం చేసి వారి మధ్యలో కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకోన్నారు ఆశ్రమంలోని ఆశ్రమ వాసులు చిన్నారిని దీవించారు.



# శ్రమజీవుల అండ ఎర్రజెండా

- సమస్యలు తీరేవరకు పోరాటాలు, త్యాగాలే కమ్యూనిస్టు నైజం
- దేశంలో వంద సంవత్సరాలు దాటిన ఏకైక పార్టీ సిపిఐ
- మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ
- ఘనంగా 100వ ఆవిర్భావ దినోత్సవం



**మరిపెడ,డిసెంబర్26(ప్రజాజ్యోతి)** శ్రమజీవులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది సిపిఐ జెండా అని, భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ వారిని చైతన్యవంతుల్ని చేస్తూ ముందుకు సాగుతుందని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు.గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అరుణ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ ఏర్పడి దేశవ్యాప్తంగా 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బడుగు బలహీన శ్రామిక కార్మిక వర్గాల హక్కులకై నిరంతరం పోరాటాలను చేస్తూ వారి హక్కుల కోసం ప్రభుత్వాలపై ప్రభుత్వ వీధి విధానాలపై నిరంతరం ఒత్తిడి తెస్తూ పెట్టుబడి వర్గాలు ఒత్తిడి నుండి కార్మికులకు కార్మికులకు రావలసిన హక్కులకు ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా100 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అనేక పార్టీలు వచ్చి అంతరించి పోయినాయి కానీ వంద సంవత్సరాలు అయిన తన మనుగడని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల హక్కులకై పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల పేదరికం కార్మిక శ్రామికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ఈ భూమి ఉన్నంత కాలం సిపిఐ పార్టీ ఉంటుందని ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవులంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని భవిష్యత్తులో పార్టీని మరింత విస్తరించ చేస్తాం ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, వీరేందర్, లింగయ్య, రాములు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కులు పంపిణీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య



**కొత్తగూడ డిసెంబర్26(ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు... ముఖ్యమంత్రి సహాయనిధి 8 లక్షల 50 వేల రూపాయల గల చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వజ్జ సారయ్య కొత్తగూడ మండల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ... అనారోగ్య రీత్యా కార్పొరేట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం చికిత్స నిమిత్తం కొరకు ఆర్థికంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రభుత్వపరంగా... ఆయా దరఖాస్తును బట్టి వైద్య భరోసా కింద లబ్ధిదారులకు అమౌంట్ కేటాయించడం జరిగినది మన ప్రియతమ నాయకురాలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అనతి కాలంలోనే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు విడుదల చేపిస్తున్నారు మండల ప్రజల తరపున రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు కార్పొరేట్ హాస్పిటల్లో ప్రభుత్వం గుర్తించిన హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ ద్వారా అనారోగ్యంగా ఉన్న వారికి 10 లక్షల రూపాయల గల మెరుగైన వైద్యం కోసం చికిత్స పొందవచ్చును దీని మన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారికంగా విడుదల చేశారు కావున ప్రతి ఒక్కరూ అనారోగ్య రీత్యా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సారన్న తెలిపారు.ఈ కార్యక్ర మంలో సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, బానోత్ రూఫ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, ఇర్ప రాజేశ్వర్ గోవిందపూర్ మాజీ సర్పంచ్, గుగులోత్ రజిత సూర్య మాజీ సర్పంచ్ కొత్తపల్లి,నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ కార్యదర్శి, సోలెం వెంకన్న మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## సేవే లక్ష్యంగా పని చేయాలి : శిగ విజయ్ కుమార్ గౌడ్



**కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** సంఘాలు, కులాలు, సంస్థలు, ఫెడరేషన్లు ఫౌండేషన్లు సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని తనకు తోచినంతగా తాను తన సామాజిక వర్గాలకు బాధ్యతగా సేవ చేయాలని హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో ఎలికట్టే వీరన్న విజయ దంపతుల కుమార్తె ఉష, సాయి కుమార్ గౌడ్ ల వివాహానికి హాజరైన ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తనను కలిసిన వివిధ సంఘాల నాయకులతో మాట్లాడారు గ్రామంలో కౌండిన్య మహర్షి కంఠ మహేశ్వర స్వామి సూరమాంబ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో తమ హాస్పిటల్ లో తాటి చెట్టు నుంచి పడిపోయిన వారికి గాయాలపాలైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే అమెరికాలో మన మిత్రులు శ్రేయోభిలాషులంతా ఇలాంటి కార్యక్రమాలలో అనేక సేవలందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ తండా రమేష్ గౌడ్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగాని నాగరాజుగౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్నె వెంకటేష్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మేట శ్రీనివాస్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే సోమన్న గౌడ్, ఏడునూతుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సైదులు, ఎలికట్టే శరత్ బాబు, ఎలికట్టే మహేష్ బాబు, గట్టు నరేష్ గౌడ్, వడ్లకొండ నరేష్, లోడే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి



**తొర్రూరు, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో జరుప తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు అన్నారు. గురువారం తొర్రూరులోని టి యు సి ఐ కార్యాలయంలో జరిగిన తొర్రూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. 12000 గ్రామపంచాయతీలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ శుభ్రత పరిశుభ్రత పాటిస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. గత పది నెలలుగా వేతనాలు అందక అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించు కుంటున్న గ్రామపంచాయతీ కార్మికులు పట్టణాలకు వలస పోతున్న దౌర్భాగ్యకరమైన పరిస్థితి తెలంగాణలో నెలకొందని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇస్తూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిసెంబర్ 27,28 తేదీలో జరుప తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని బీకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య అధ్యక్షత వహించగా మండల నాయకులు యాకయ్య, శివ, రవీందర్, బాలు,మహేష్ మురళి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అలుపెరుగనిది సిపిఐ పార్టీ పోరాటం

- గ్రామాలలో ఎర్రజెండా రెపరెపలు
- సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆచంటి ప్రసాద్



**వాజేడు, ప్రజాజ్యోతి:** భారతీయ కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వంద సంవత్సరాలలోకి అడుగు పెట్టిన సందర్భంగా వాజేడు మండలంలోని అన్ని గ్రామాలలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆచంటి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సిపిఐ పార్టీ ఎర్రజెండాను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆచంటి ప్రసాద్ మాట్లాడుతూ పేదల కోసం, కార్మికుల కోసం, కర్షకుల కోసం, శ్రామిక వర్గాల కోసం పుట్టి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన ముందుకు సాగిపోతుందని, ప్రజల పక్షాన పోరాడి ముందుకు సాగుతూ అలుపెరుగని పోరాటం సిపిఐ పార్టీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గార రాంబాబు, బొల్లె వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీను, భాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మల్లయ్య



**గణపురం ప్రజా జ్యోతి డిసెంబర్ 26** మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న చిలివేరు మల్లయ్య టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కె. కిరణ్ లను ఏన్నుకున్నాట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వరరావు తెలిపారు. కె టి పి పి లో పనిచేస్తున్న ఈ ఇద్దరు ఉద్యోగులను వారి సేవలను గుర్తించి కె టి పి పి నుండి రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెన్ కో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కె టి పి పి ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామన్నారు. కె టి పి పి తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెన్కో ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని వారి హక్కులు సాధించుకునే వరకు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కె టి పి పి నుండి ఇద్దరికీ రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్తులకు సోలాపూర్ చెద్దరులు పంపిణీ చేసిన రాంపల్లి శ్రీనివాస్



**కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మండలంలోని ఏడునూతుల గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఇంటికి ఒక సోలాపూర్ చెద్దరును రాంపల్లి శ్రీనివాస్ అందించారు. హైదరాబాద్లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ తన పుట్టిన గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ చలికాలంలో గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా సోలాపూర్ నుండి ప్రత్యేకంగా 1200 చెద్దరులు తెప్పించి, కుల మతాలకు అతీతంగా బుధ, గురువారం రెండు రోజుల పాటు ప్రతీ ఇంటికి తిరిగి స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుండి విశేషమైన స్పందన లభించింది. శ్రీనివాస్ చేసిన సేవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలికట్టె సోమన్న, మిట్టపెల్లి వీరాస్వామి, బేతోజు బ్రహ్మచారి, రాంపల్లి పాపయ్య, దుదిగాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకం

* బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి

**తొర్రూరు, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి )** సమాజాభివృద్ధిలో,ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకమని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మేధావి వర్గమైన న్యాయవాదులు తమ కుటుంబంతో పాటు వ్యవస్థలోని రుగ్మతలపై నిత్యం స్పందించాలనీ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూర్ బార్ అసోసియేషన్ ను సందర్శించిన ఆయన ప్రతీ సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా తొర్రూర్ న్యాయవాదులకు నూతన సంవత్సర డైరీలను అందజేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం , సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, ముకుందరావు, వల్లపు మహేష్, వల్లపు మధుసూధన్, ముకుంద రావు,అజయ్ కుమార్,ఐలోని, శ్రీశైలం,లాలు, మైలపాక అశోక్, గోపాల్, సైదులు,నగెష్,గంపల ప్రవీణ్, ఎల్లేష్,పల్లవి, విజయ, యాకేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

## స్వాతంత్ర పోరాటంలో సీపీఐ ది కీలకపాత్ర
## అధికారం లేకున్నా వంద సంవత్సరాలు పూర్తి
## సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి,డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):** అధికారం లేకున్నా వంద సంవత్సరాలు పూర్తి చేసుకొని స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన పార్టీ సీపీఐ అని మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వ్యాప్తంగా సీపీఐ ఎర్రజెండాలు ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,ఉద్యమాలపై వివరించారు.మత ఛాందసవాదుల నుంచి దేశాన్ని రక్షించేందుకు, ప్రజలకు విద్య,వైద్యం వంటి సౌకర్యాల కలత్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు ఇప్పటికీ పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా పార్టీ పోరాటం చేస్తోందన్నారు.వందో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 30న నల్గొండ ఎన్జీ కాలేజీ మైదానంలో జరిగే కమ్యూనిస్టు సభకు వేల సంఖ్యలో ప్రజల హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,కుందూరు వెంకటరెడ్డి,పంగ గోవిందా, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి,దైద ఏసుపాదం, మాతంగి ప్రకాశం,మెండే లింగరాజు,ఈద సైదులు, పీరయ్య,నందిపాటి కసయ్య, ముండ్ల కోటయ్య,వెంకన్న, ఆకుల శ్రీను,చింతల వీరబాబు కొత్త అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ విలీనం

## నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు
## మేనేజర్ సిద్ధార్థ

**నేరేడుచర్ల ,డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ బ్యాంక్ విలీనం అవుతున్నాయని నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సిద్ధార్థ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నేరేడుచర్ల లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల విలీనంలో



భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతికపరంగా మార్పుల కోసం ఈనెల 28 నుండి 30 వరకు బ్యాంకు సేవలను నిలిపివేయునట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు జరుగుతుందన్నారు.ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు 9 రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుకు సంబంధించి ఖాతాదారులకు ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకులో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,క్యాషియర్ వెంకటేశ్వర్లు,ఆఫీస్ అటెండ్ వై సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాదం చాలా గొప్పది

## -జిల్లా కాంగ్రెస్ నాయకుడు గజ్జల శివారెడ్డి



**నాంపల్లి,డిసెంబర్,26(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని శ్రీశైల భ్రమరాంభిక మల్లికార్జున స్వామి జ్యోతి ఇరుముడి కార్యక్రమం జ్యోతి లింగాల అభిషేక కార్యక్రమానికి విచ్చేయుచున్న నాంపల్లి భక్త బృందానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి-దీపికా రెడ్డి దంపతులు రూ. 20వేలు భక్త బృందం అన్నప్రసాద కార్యక్రమానికి అందజేశారు. అన్న ప్రసాదం చాలా గొప్పది. ఎందుకంటే దానం తీసుకున్నవారు ఇక చాలు అని చెప్పే ఒకే ఒక్క దానం అన్న ప్రసాదం. దానం తీసుకున్న వారిని తృప్తిపరిచే దానం అన్న ప్రసాదం మాత్రమే.. అందుకే అన్న ప్రసాదం మహాదానం, గొప్పదానం అంటారు.

# నడిగూడెంలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి:** ఎత్తి పోతల పథకంలో సిబ్బందికీ పాతవారికి ఉత్తంకుమార్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొమ్మటే మా మీద గుడ్డ కాల్చివేయటం సమంజసం కాదన్నారు.దొంగే దొంగ అన్నట్లు ఉన్నదన్నారు. మేము సీఎం రిలీఫ్ ఫండ్.దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒకరి దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు నిరూపిస్తే నడిగూడెం నడిబొడ్డున ముక్కునేలకు రాస్తామని తెలిపారు.ఔట్సోర్సింగ్ అనేది ప్రభుత్వ సంస్థ కాదని ప్రభుత్వం నిబంధన పాటించలేదని సంబంధిత మంత్రి పాతవారికి ఐ టీ ఐ ఉంటే ఆపరేటర్లుగా. లేనివారికి వాచ్మెన్ గా లస్కర్లుగా అనుభవం ఉంటే ఎలక్ట్రిషన్లుగా తీసుకుంటామని మాట ఇచ్చారని అందుకోసం వారి సీనియార్టీని గుర్తించి పాతవారిని కొనసాగిస్తూ కొత్తవారిని తీసుకోవాలని కోరామన్నారు.
బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత ప్రభుత్వాల కంటే ధాన్యాన్ని మూడింతలు ఉత్పత్తి చేసి దేశంలో తెలంగాణ నెంబర్ వన్ దాన్యగారంగా బి ఆర్ఎస్ ప్రభుత్వం నిలిపింది అన్నారు. కోదాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి అనేది శిలాఫలకాలకే పరితమైందన్నారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్ , మౌలానా. ఎస్కే గౌస్.బుడే సాహెబ్.బడుగుల వెంకటేశ్. బిరవల్లి సుధాకర్ రెడ్డి. కలకొండ లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు..



# అడ్డగూడూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు

**అడ్డగూడూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ అడ్డ గూడూర్ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ అధ్యక్షతన జరగగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చెడే చంద్రయ్య పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేస్తూ అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు.
కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన



ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులుగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు.
తెలంగాణ ప్రాంతంలో రజాకారులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు . ఈ అడ్డగూడూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 500 ఎకరాల పెద్ద రేగడి భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని ఆ పోరాటానికి బాలెంల నరసయ్య వడకాల చంద్రారెడ్డి నాయకత్వం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, వివిధ గ్రామ శాఖ కార్యదర్శి బొనుగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చెడే నాగేష్, బెల్లి శ్రీకాంత్, ఎడ్ల వెంకటయ్య, చుక్క అంజయ్య, మొగులయ్య, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అసమాన త్యాగాలతో నిర్మితమైన సిపిఐ

**సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగ పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులది**

**రాబోవు రోజులలో చట్ట సభల్లో కమ్యూనిస్టులదే కీలక పాత్ర**

**సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పీడిత ప్రజల పక్షంగా రైతు కార్మిక వర్గ పక్షపాతిగా నిలబడి అసమాన త్యాగాలతో సిపిఐ నిర్మితమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భవ



దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం సత్యం మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్యం పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులని అన్నారు. భూ సమస్యను ఎజెండగా చేసుకొని లక్షలాది ఎకరాలు ప్రజలకు పంచి దళిత గిరిజన వర్గాల హక్కుల కోసం పోరాడి ఈ వంద సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం సాగించి ఆర్థిక అసమానతలు లేని దోపిడీ, పీడన లేని నూతన సమాజం స్థాపనే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఇవాళ కార్పొరేట్ రాజకీయాల వల్ల చట్టసభలలో బలహీనంగా ఉన్న రాబోయే రోజుల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. మతోన్మాదం పెచ్చరిల్లి దేశ సంపదని ఆదాని, అంబానీ కార్పొరేట్ వర్గాలు దోచుకుంటున్నాయని బిజెపి వారికి ఉపయోగపడే విధంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. 100 సంవత్సరాల సిపిఐ సుదీర్ఘ ప్రయాణం డిసెంబర్ 30న నల్లగొండలో శత వార్షికోత్సవాల సభని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి కమ్యూనిస్టులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.వీరస్వామి, బి. నరసింహ, రమేష్, లెనిన్, ముత్యాలు, రమ, సుజాత, ప్రద్యుమ్నారెడ్డి, యూసఫ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ

## -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ అంజాచారి

**నాంపల్లి,డిసెంబర్,26(ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26,2024 నాటికి వందవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో గురువారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజచారి సీపీఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ పార్టీ వందవ వసంతాల అడుగు పెడుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా ఎన్జీ కాలేజీలో జరిగే బహిరంగ సభకు నాంపల్లి నలుమూలల నుండి వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు.భారతదేశంలో అతి పెద్దదైన నైజాం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండేదని వెట్టిచాకిరి, తీవ్రమైన దోపిడి, లక్షలాది ఎకరాల భూకేంద్రీకరణ ప్రజలను తీవ్ర దారిద్ర్యానికి గురి చేసింది. సీపీఐ నాయకత్వంలో మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది. అలాగే కేరళలో పున్నప్ర-వాయ్ లార్, బెంగాల్ లో తేభాగా పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వం కిందనే జరిగినవి ఇవి కాక అనేక ఇతర రాష్ట్రాల్లో జాతీయ ఉద్యమంతో కలిసి పోరాడింది. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కోసం, న్యాయబద్ధమైన వేతనాల కోసం, విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలు నిర్వహించింది. రైతు సంఘాల ద్వారా దున్నేవారికి భూమికోసం న్యాయమైన ధరల కొరకు పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శులు ఊరుపాక వెంకటేష్ ,నేతాల్ల రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు దండిగా వెంకటయ్య,కోరే సత్తయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గిరి స్వామి,



బుషిపాక ప్రశాంత్,కానుగుల మహేష్ ,నారపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 ఏళ్ల పండగ ర్యాలీ..

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి) :** భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాయిద పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. సిపిఐ పార్టీ భారతదేశంలో ప్రారంభించి



99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 100 జెండాలతో సిపిఐ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. స్థానిక చౌరస్తాలో అమరవీరుల స్మారక స్థూపం ఏర్పాటు చేసి ఘనంగా నివాళు లర్పించారు. 100 సంవత్సరాల కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న దేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్లో సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. 1917లో రష్యాలో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించిన స్ఫూర్తితో భారత్ లో అనేకమంది యువకులు ముందుకు వచ్చి సిపిఐ పార్టీని నెలకొల్పారన్నారు. నాటి నుంచి నేటి వరకు దేశంలో జరిగిన అనేక పోరాటాలకు సిపిఐ పార్టీ కేంద్ర బిందువుగా నిలిచింది అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర పోరాటాలలో, కార్మిక ఉద్యమాలలో సిపిఐది కీలక పాత్ర అన్నారు. తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. కార్మిక కర్షక లోకాన్ని ఏకం చేసి సాయుధ పోరును కొనసాగించి తెలంగాణను నిజాం రాజుల నుంచి విముక్తి చేసిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ విముక్తి పోరాటంలో సిపిఐ పార్టీ 4500 మంది విప్లవ వీరులను కోల్పోయిందని తెలిపారు. అనేకమంది



వీరుల త్యాగాల ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛ వాయువులతో జీవిస్తున్నారని తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన మిలిటరీ శిక్షణ కేంద్రం, బీడీఎల్ వ్యతిరేక ఉద్యమాన్ని సిపిఐ పార్టీ ముందుండి నడిపిందన్నారు. దివంగత ఎంపీ ధర్మబిక్షం రాచకొండ అడవుల్లో పేద ప్రజల కోసం భూ పోరాటాలు నిర్వహించి వందల ఎకరాల భూములను పంపిణీ చేశాడన్నారు. దున్నే వానికి భూమి, గీసే వాడిదే చెట్టు అనే నినాదంతో పోరాటాలు చేసి వేలాది ఎకరాల భూములను జమీందారులు భూస్వాముల నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉన్నదని వివరించారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో గులాం రసూల్, పల్లె లక్ష్మారెడ్డి, కురిమిద్దె లింగయ్య, పల్లె జంగారెడ్డి, ఉయ్యాల మల్లయ్య, ఎల్లంకి శ్రీనివాస్ వంటి ఎందరో సిపిఐ నాయకులు పేద ప్రజల కోసం పోరాడి అమరులయ్యారన్నారు. ఈ 100 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ చేసిన పోరాటాలను నేటి సమాజానికి వివరించడానికి గ్రామాలు, మండలాలలో 100 సంవత్సరాల పండగను నిర్వహిస్తున్నట్లు యాదగిరిరావు ప్రకటించారు. ఈనెల 30న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, ఏ ఐ ఎస్ ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి ఎంఏ రెహమాన్, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల కార్యదర్శులు దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్ రెడ్డి, నాయకులు తోకల రామ్ రెడ్డి, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, వేరే వాళ్ళ యాదయ్య, కొండూరు వెంకన్న, మాజీ ఎంపీటీసీ జంగయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ దాత.. కర్నాటి పార్వతమ్మ మృతికి సంతాపం

**నాంపల్లి, డిసెంబర్,26(ప్రజా జ్యోతి):** పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, భూమి దాత కర్నాటి పార్వతమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢమైన



సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్ రమేష్,సహాయ కార్యదర్శి ఊరిపాక వెంకటయ్య, నేతాల్లరాజు, ఏఐఎస్ఎఫ్ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు దండిగ వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, బుషిపాక ప్రశాంత్, కానుగుల మహేష్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సామాజిక తనిఖీ గ్రామ సభలు ..

**నడిగూడెం, డిసెంబర్ 26 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలంలోని గ్రామాలలో 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి



గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ గ్రామసభలను గురువారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్ పి లు గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలను గ్రామ సభలలో పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి పని చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీవో విజయలక్ష్మి,ఏపీఓ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పి లు,వీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, సామాజిక తనిఖీ అధికారులు,ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**మునగాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అరవపల్లి





ప్రవీణ్ కార్యదర్శిగా కందికొండ సతీష్ కోశాధికారిగా బ్రహ్మదేవర అఖిల్ లను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు కాపర్తి మణికంఠ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి వెంకట గురుమూర్తి, డిస్టిక్ కో ఆర్డినేటర్ పివిడి ప్రసాద్, ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు ,చెక్క కిషోర్, చిల్లంచర్ల యశ్వంత్ మరియు ఇతర వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

## సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**రామన్నపేట,డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** రామన్నపేట సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, యూరియా అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,సీఈవో గూడూరు జంగారెడ్డి తెలిపారు. కోరమాండల్ కంపెనీకి చెందిన 28-28-0,14-35-14, ట్రై గోల్డ్, సల్ఫర్ మాక్స్, నానోజ్యం, డిఏపి గోదావరి, 20-20-013, సూపర్, ఐపీఎల్ పొటాష్, మార్క్ పెడ్ కు చెందిన యూరియా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు

* ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
* మృతుల కుటుంబాలను పరామర్శించిన షబ్బీర్ అలీ
* న్యాయం జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్న షబ్బీర్ అలీ



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో బిక్కనూర్ ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శ్రుతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ కుటుంబాలను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు.ఎస్సై సాయికుమార్ మృతదేహానికి పూలమాల వేసి షబ్బీర్ అలీ నివాళులర్పించారు.నిఖిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.పోలీసు ఉన్నత అధికారులతో ఘటనపై సమాచారం తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ మాట్లాడుతూ అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో ముగ్గురు మృతి చాలా బాధాకరం అని అన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు,ఎస్సై సాయికుమార్ కు పోలీస్ శాఖలో మంచి పేరుందని,ఆయన భార్య బీఈడీ చేసింది. ఆమెకు ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, కానిస్టేబుల్ కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగం వచ్చేలా ప్రయత్నం చేస్తా అన్నారు. విచారణ అనంతరం నిఖిల్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా అన్నారు.

## 26 సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి 26 చెక్కులను 16 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో గురువారం దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారు.సమగ్ర సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు.

## టీఎస్ యు టి ఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** టీఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా ఆకుల బాబు ప్రధాన కార్యదర్శిగా ఈ సాయిలు ఎన్నికయ్యారు,రాష్ట్ర కన్వీనర్ రాజవర్ధన్ రూప్ సింగ్, నారాయణ,సాయి గౌతమ్, నాంపల్లి,బాలయ్య,దయాకర్ తదితరులు ఎన్నికయ్యారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్

**భీమ్గల్,డిసెంబర్ ప్రజాజ్యోతి:** మండలంలోని సంతోష్ నగర్ తండాలో గత కొన్ని రోజుల నుంచి మూడు ముక్కల పేకాటను బెట్టింగ్ పెట్టి ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు భీమ్ గల్ ఎస్సై మహేష్ గురువారం తన సిబ్బంది తో కలిసి మఫ్టీలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు భీంగల్ ఎస్ఐ మహేష్ తెలిపారు.వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న 18, 350 రూపాయలను,నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.



కామారెడ్డి పట్టణంలోని రాజంపేట రైల్వే గేట్ వద్ద ఎం ఎస్ సోఫా డిజైనర్ షోరూంను గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రారంభించారు.

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26( ప్రజాజ్యోతి)

# సిపిఐ వందేళ్ల సంబరాలు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా కార్యాలయం లో భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ. 99 సంవత్సరాలు నుండి 100 సంవత్సరాలు కి అడుగుపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని ఇప్పటికీ వంద సంవత్సరాలు అడుగు పెట్టిందని వంద సంవత్సరాలు చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు అనంతరం తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అనేకమంది 4000 పైగా కమ్యూనిస్టు నాయకులు అమరులయ్యారని అలాగే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కేవలం కమ్యూనిస్టులు గాని నిజాం కు వ్యతిరేకంగా పోరాడి బానిస సంకెళ్లకు విముక్తి చేసుకున్నటువంటి కమ్యూనిస్టులని అనేక మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగం చేయడం జరిగిందన్నారు కామారెడ్డి ప్రాంతానికి చెందిన పరిహారం రంగాచారని ఆయన అన్నారు ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగం వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. బ్యాంకింగ్ రంగం ఎల్ఐసి విద్యారంగం సింగరేణి విమానరంగం రవాణా రంగం వైద్యరంగం నిరుపేదల ఉపయోగపడు రంగాలన్నీ అంబానీ ఆదాని అప్పజెప్పడం జరుగుతుందని లక్షలాది కోట్ల అప్పులు చేసి భారతదేశాన్ని దోచుకుంటున్నారని నల్లధనాన్ని తీసుకురాక నోట్లు రద్దుతో ప్రజలను మధ్యతరగతి నిరుపేదలను మరి నిరుపేదలుగా కేంద్ర ప్రభుత్వము విధానాలు తీసుకొచ్చిందని రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక ఆత్మహత్యల గురవుతున్నారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వము నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ప్రైవేటు సెక్టార్లలో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు మార్చుకోకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు .ఈ సంవత్సరం పాటు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు గ్రామ గ్రామాన మండల లో సిపిఐ జెండా ఆవిష్కరణ ప్రజా సమస్యల పైన ఉద్యమము ఉంటుందని ఆయన అన్నారు .ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వము సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేవని నిత్యవసర వస్తువులు ఆకాశం అంటుతున్నాయని రైతు పాస్ బుక్కులు రైతుబంధు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం దేవయ్య ఎం రాజమణి బత్తుల ఈశ్వర్ ఏం మల్లేష్ జిల్లా నాయకులు పెద్ద హైదర్ హనుమాన్లు సాయిలు స్వామి జంపయ్య హైదర్ షకిల్ అజ్మత్ అశోక్ రాజిరెడ్డి ఏం లక్ష్మణ్ బీరయ్య ఆర్ లక్ష్మణ్ రాజు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐతో సహా మహిళా కానిస్టేబుల్,సొసైటీ జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య?



* రెండు రోజులుగా బిక్కనూరు ఎస్సై సాయికుమార్ అదృశ్యం?
* సాంకేతిక పరిజ్ఞానంతో ఘటన స్థలం గుర్తింపు
* అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో బోటు సాయంతో,గజ ఈతగాలతో వెతుకి మృతదేహాల వెలికితీత

**కామారెడ్డి బ్యూరో,డిసెంబర్ 25( ప్రజా జ్యోతి),** కామారెడ్డి జిల్లాలో ఒక ఎస్సై,మహిళా కానిస్టేబుల్, ప్రేమ వ్యవహారమే ఓఎస్ఐ, ఓ మహిళ కానిస్టేబుల్, తోపాటు ఆపరేటర్ ఆత్మహత్య ఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపింది. కామారెడ్డి జిల్లా బిక్కనూరు ఎస్సైగా పనిచేస్తున్న సాయికుమార్(31) బీబీపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతి(30) బీబీపేట సొసైటీలో ఆపరేటర్ గా పనిచేస్తున్న నిఖిల్(28) ఎస్ఎస్ నగర్ మండలం ఆడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో పడి మృతి చెందారు. ఎస్సై సాయికుమార్ కారు తోపాటు సెల్ ఫోన్లు లభించాయి. బోటు సాయంతో గజ ఈత గాళ్లు వెలికి తీశారు. ఎస్సై, మహిళా కానిస్టేబుల్ మధ్య ప్రేమ వ్యవహారం లో తలెత్తిన సమస్య తోనే ఆత్మహత్య ఘటన జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి? ఎస్సైతో పాటు ఆపరేటర్ కారులో రాగ మహిళా కానిస్టేబుల్ శృతి ఒంటరిగా వచ్చిందా లేక వారితో వచ్చిందా అనేది తెలియాల్సి ఉంది. శృతి ఆత్మహత్య గురించి ఎస్సై సాయికుమార్ కు ముందే చెప్పినట్లు సంఘటన తీరును బట్టి తెలుస్తుంది. శృతి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి దూకడంతోనే ఆమెను రక్షించేందుకు వెళ్లిన ఎస్సై సాయికుమార్ తో పాటు ఆపరేటర్ రక్షించేందుకు వెళ్లి మృతి చెందినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా ఎస్సై ,మహిళా కానిస్టేబుల్ లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది? రెండు రోజులుగా పోలీసులు మృతుల ఫోన్లు ట్రే స్సింగ్ కోసం ప్రయత్నించగా బుధవారం రాత్రి సిగ్నల్ ఎక్కడ అగాయని చూడగా అడ్లూరెల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై మూడు సెల్ ఫోన్లు లభించడంతో పాటు చెప్పులు, ఎస్సై సాయికుమార్ కారు లభించినట్లు తెలుస్తుంది. ఈ విషయం ఎస్పీ సింధు శర్మకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పెద్ద చెరువు కావడంతో పాటు నీరు నిండుగా ఉండడంతో మృత దేహాలను వెతికెందుకు గజాయితగాలను తెప్పించారు. బోటు సాయంతో శవాలను తీశారు. సంఘటన స్థలంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు, సిఐలు రామన్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుండి గురువారం కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించి పోస్టుమార్టం నిర్వహించేంతవరకు అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి దగ్గరుండి పోస్టుమార్టం నిర్వహించి అంబులెన్సో ఆయా స్వగ్రామాలకు మృతదేహాలను తరలించేంతవరకు అడిషనల్ ఎస్పి నరసింహారెడ్డి ఆసుపత్రులో ఉన్నారు. మృతుల కుటుంబాల రోదన వర్ణనాతీతం!

## ఆసుపత్రికి భారీగా తరలివచ్చిన మృతుల బంధువులు కుటుంబ సభ్యులు






**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి);** ఎస్సై సాయికుమార్ తో పాటు కానిస్టేబుల్ శృతి ,సొసైటీ ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించడంతో జిల్లా నలుమూలల నుంచి పోలీసు బలగాలతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు భారీగా తరలి వచ్చారు. బుధవారం రాత్రి నుండి, గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా ఆస్పత్రి ప్రాంగణము పోలీసు బలగాలు, మీడియా, వైద్య బృందంతో జిల్లా ఆస్పత్రి ఆవరణ కుటుంబ సభ్యుల తో క్రిక్కిరిసిపోయింది. కుటుంబ సభ్యుల, బంధువుల రోధనలు, వర్ణనాతీతం. జిల్లా లోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ,డిఎస్పి లతో పాటు సి ఐ లు,ఎస్ఐలు,భారీ గా పోలీసు బలగాలు మొ హరించారు. కామారెడ్డి పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భారీ బందోబస్తు నిర్వహించారు.

పోలీసుల భారీ బందోబస్తు మధ్యనే మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక వాహనంలో స్వగ్రామాలకు తరలించారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల వరకు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను ప్రత్యేక వాహనాలలో పోలీసుల బందోబస్తు మధ్య మృతుల స్వగ్రామాలకు తరలించారు.అనంతరం మృతులా అంత్యక్రి యలు పూర్తి చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, డిసెంబర్ 26 (ఆర్ఎన్ఎ):** వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నెనా జెస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

**తిరుమల,డిసెంబర్26(ఆర్ఎన్ఎ):** భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

## 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం

### వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా టిక్కెట్ల విక్రయం

**తిరుమల,డిసెంబర్26(ఆర్ఎన్ఎ):** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడిరచారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు.

తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదా నం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## క్రీడాకారులకు జర్సీ డ్రెస్ కోడ్ అందజేత

* లింగాల చిన్న శంకర్ గౌడ్



**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలంలో జరిగిన టోర్నమెంట్ లో సీఎం కప్ జిల్లా స్థాయి జట్టు సెలెక్షన్ ఎంపిక చేయటం జరిగింది. గురువారం హైదరాబాద్ లో జరగనున్న సీఎం కప్ టోర్నమెంట్లో లో పాల్గొనటానికి జిల్లా జట్టు హైదరాబాద్ బయలుదేరి వెళ్లడం జరిగింది.క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడల పై మక్కువ కలిగిన రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన చిన్న శంకర్ గౌడ్ జిల్లా ఫుట్బాల్ క్రీడా జట్టుకు 22 మంది క్రీడాకారులకు డ్రెస్ కోడ్ జెర్సీలు డొనేట్ చేసి క్రీడల పై,క్రీడాకారుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ విధంగా దాతలు ముందుకొస్తే క్రీడల్లో క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ ఆటల్లో కూడా రానించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని అన్నారు.క్రీడలు ఆడటం మూలంగా యువత మత్తు పానియాలకు ఇతర చెడు అలవాట్ల వైపు వెళ్లే అవకాశాలు ఉండవని ప్రవీణ్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ధర్ని ప్రవీణ్ కుమార్, గుర్జ కుంట స్వామి, వ్యాయామ ఉపాధ్యాయుడు చందు, రసూల్, బాలరాజ్, శంకర్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. జిల్లా కు ఫుట్ బాల్ కప్ తీసుకొని వస్తామని క్రీడాకారులు ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

* రంగు రవీందర్ గౌడ్



**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రామారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్ గురువారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. మదన్ మోహన్ రావు వారి నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, రామారెడ్డి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, శీల సాగర్,ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, గ్రామ కాంగ్రెస్ సెక్రెటరీ లక్కాకుల శేఖర్, సీనియర్ నాయకులు చాత్రబోయిన కిషన్, ఫారుక్, నామాల శ్రీను, గోవింద్ నాయక్, అరవింద్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి సంస్థాగత ఎన్నికలు బూత్ స్థాయి అధ్యక్షుల నియామకం

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని కామారెడ్డి పట్టణం టెక్రియాల్ 40వ వార్డు బీజేపీ కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థాగత మార్పుల్లో భాగంగా 255 బూత్ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, 256 బూత్ అధ్యక్షుడిగా రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మిరెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటురి శ్రీకాంత్ లు బూత్ అధ్యక్షులని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి!

*ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును కండిస్తున్నాము!
*బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్



**చిన్నకోడూర్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ టార్గెట్గా రేవంత్ రెడ్డి. పని చేస్తున్నారని అక్రమ అరెస్టులతోని భయపెడుతూ తెలంగాణను ఏలాలని చూస్తున్నాడని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తూ బయపెట్టాలని చూస్తే బయపడేవాళ్ళు ఎవరు లేరని.తెలంగాణ రాష్ట్రాన్ని నిండ ముంచ్చడానికే రేవంత్ రెడ్డి దీక్ష భూనిండని ఇచ్చిన హామీలను ప్రతిపక్షాలు ప్రజలు అడగకుండా ఉండడానికే ఒకపక్క బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తూ మరోపక్క హైడ్రా కూల్చివేతలతో ప్రజలను అదే విదంగా సినిప్రముకులను బెదిరించడం ఇదంతా ఎవరికోసం చేస్తున్నట్లు ఏందుకోసం చేస్తున్నట్లు అని అన్నారు.రేవంత్ రెడ్డి ఆరాటమంతా తన కుటుంబం కోసమేనని తన స్వలాభం కోసమేనని తెలంగాణ ప్రజల కోసం ఏమాత్రంకాదనిఅన్నారు .బెదిరింపులకు పాల్పడుతూ అక్రమా అరెస్టులు చేస్తూ పాలన కొనసాగిస్తానంటే స్వతంత్ర భారత దేశంలో దీన్ని ఎవరు సహించరని అధికార ఏ ఒక్కరి స్వంతం కాదని గుర్తుచేస్తూ ఎర్రోళ్ల శ్రీనివాసుని తక్షణమే విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.అనాతి కాలంలో నీ పదవి ఊడడం ఖాయమని అందుకు మీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నారని ఏ దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకరాజ్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్, మహేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు



**ప్రజా జ్యోతి,దుబ్బాక:** నేటి సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలై, వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలను ఎవరైనా విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు గురువారం దుబ్బాక పట్టణంతో పాటు హబ్సిపూర్ గ్రామంలోని పలు పాన్ షాప్లు, కిరాణా దుకాణాల్లో మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా దుకాణాలలో గాని, పాన్ షాపుల్లో గాని డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే, పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను తరిమి కొట్టాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో నేటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత రంగాల్లో స్థిరపడాలని కోరారు. ఆయన వెంట దుబ్బాక పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ బూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన

* పాల్గొన్న ఎమ్మెల్యే కె. మాణిక్ రావు

జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలం కొల్లూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, గ్రామ మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ లు పరమేష్, కిషన్, నాయకులు డాక్టర్. నాగరాజ్, కొల్లూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**



**చేర్యాల ప్రజాజ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కి వంద సంవత్సరాల సుదీర్ఘమైన పోరాట చరిత్ర గలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం చేర్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. నిరంతరం స్థానిక సమస్యలతో పాటు అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, మల్లిగారి నర్సింహులు, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వెలుగల యాదగిరి, బంగారు ప్రేమ్ కుమార్, బోయిని రాజు, ఎర్ర అశోక్, చేరాల స్వామి దాసు, మేనేపల్లి కిష్టయ్య, నంగి సత్తయ్య, బియ్య బాల రాజు, ఉడుత సత్యనారాయణ, దుబ్బాక బాల నర్సు, దుబ్బాక బుచ్చయ్య, దుబ్బాక ఎల్లవా, గాజుల గాజుల మూర్ఖండయ్య, మేడమైన బాల నర్సు, చాప స్వామి, వంగపల్లి వెంకటయ్య, కొక్కొండ సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, ఎండీ. అజీమ్, కనుకయ్య, కనక రెడ్డి, లేగల అరుణ్, కొక్కొండ నాగరాజు, గర్నపల్లి సురేష్, కొక్కొండ నరేష్, కొక్కొండ రాజయ్య, లేగల బాల నర్సు, నర్సింలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలు ప్రక్రియలో కఠిన నిబంధనలు తొలగించాలి



* డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
* జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఖాళీ స్థలం ఉన్నవారికి ఇళ్ళుకట్టుకినే విధంగా చెస్తామని చెబుతూనే ఖాళీ స్థలానికి కాగితాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది పెదలకు ఇళ్ళు నిర్మించె కళ దూరమయ్యే ప్రమాదమున్నదని దానిని తొలగించాలని గురువారం నాడు గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డి కి తెలిపారు.ఈ సందర్బంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలలో ఇళ్ళకొసం 80.54 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నరన్నారు.దరఖాస్తుదారుల ఇళ్ళకు సర్వేయర్లు వెళ్ళి ఇళ్ళ యాప్ లో నమోదు చేస్తున్నందున క్షేత్ర స్థాయిలో పెద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటునరన్నారు.నియోజక వర్గానికి 3500 ఇళ్ళ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ళు నిర్మించి ప్రతి ఇళ్ళుకు 5 లక్షలు ఇచ్చి నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయానికి పెదలు దూరమయ్యే ప్రమాదమున్నదన్నారు.
మెదటి విడతలో 7,740 కొట్ల రూపాయలు ,పీఎం అవాస్ యోజన క్రింద 1.50 లక్షలు ఇస్తున్నరన్నారు.ప్రభుత్వ అధికారులు నిజమైన నిరు పెదలను గుర్తించి వారికి అందె విధంగా చేయాలని ఇతరాత్ర నిబందనల పేరా పెదలకు ఇళ్ళ నిర్మాణ ప్రక్రియకు దూరం చెయ్యొందన్నారు.
ఈ కార్యక్రమంలో సినియర్ దళిత నాయకులు చంద్రం,సతీష్ కుమార్,సాయిలు పాల్గొన్నారు.

# తమ్మడ్ పల్లి భారత్ నగర్ లో సీపీఐ 100 సంవత్సరాల సంబరాలు



**జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని తమ్మడ్ పల్లి భారత్ నగర్ లో గురువారం రోజు సీపీఐ 100 సంవత్సరాల సంబరాలు నిర్వహించు కోవడం జరిగింది.సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు అధ్యక్షత సమావేశం నిర్వయించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ 100 సంవత్సరాల పతాక ఆవిష్కరించడం జరిగింది. సమా వేశంలో మాట్లాడుతూ ఎర్ర జండా ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పై అనునిత్యం పోరాడుతూన్న జం డా ఎర్ర జండా అని చెప్పుకోవచ్చు గతంలో ఎర్ర జండా ఉద్యమములో కామ్రేడ్ రవి నారాయణరెడ్డి కామ్రేడ్, బద్దం ఎల్లారెడ్డి, కామ్రేడ్ ముగ్దుమ్ మొయినోద్దీన్, కామ్రేడ్ మంజుర్ హైమద్, కామ్రేడ్ పామ్ పాట్కర్ రామారావు ఆశయాలకు కొరకై హమారులై నరు వారి బాటలో నడుస్తామని ప్రజా సమస్యలపై పోరాడుతామని ఆయన అన్నారు. గతములో దునేవాడిదే భూమిరా అనే నినాదంతో ముందుకు వెళ్లి ఉద్య మాలు నిర్వహించి అమరుల అయినరు. ఎంతోమందికి ప్రభుత్వాలతో పోరాటాలు నిర్వహించి భూములు పంచిన ఘనత ఎర్ర జండకే దక్కుతుందని లక్షల ఎకరాల భూములను పంచి ఇండ్ల స్థలల కొరకై పోరాటాలు చేసి ఇండ్లస్థలల ఇప్పించిన ఘనత ఎర్ర జండాదేనని ఆయన అన్నారు. అందుకని యావత్ ప్రపంచ దేశాలు ఎర్ర జండా సంబురాలు జరుపుకోవడం జరుగు తుంది. ఈ రోజు సీపీఐ 100 సంవత్సరాల శుభ సందర్బంగా సంగారెడ్డి జిల్లాలో రక్త దానం శిబిరాలను ఎరుపాటు చేస్తామని ఆయన అన్నారు.100 సంవత్సరాల సందర్బంగా సీనియర్ నాయకులకు శాలువ లతో సన్మానం చేయడాం జరిగింది.సన్మానం జరిగిన వారిలో కామ్రేడ్ లక్షమరెడ్డి,సయ్యద్ మొయినోద్దీన్, సంగప్ప సయ్యద్ నవాజ్ అల్లి, సూర్య వీరికి సన్మానం చేయడం జరిగింది. జహీరాబాద్ స్థానిక ఎన్నికలో కౌన్సిల్ గాని ఎంపీటీసీ, గాని జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి

* ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని



**జహీరాబాద్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతిన్యూస్)** పార్లమెంటు లో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత జాతికి, పార్లమెంటుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ మన యొక్క హీరో అని బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అహంకార పూరితంగా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ నిర్మాత పై నాయకులకు ఉన్నటువంటి విద్వేషానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని ఆయన దుయ్య బట్టారు. పార్లమెంటులో భారత రాజ్యాం గానికి ఇది ఘోర అవమానంగా జాతి భావిస్తుందని అన్నారు. ఈ దురుద్దేశ పూర్వక వ్యాఖ్యలు అట్టడుగు వర్గాలైన దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలపై దాడి చేసినట్లే అని అన్నారు.అధికారంలో దగ్గర్నుండి ఒక రాజ్యాంగ నిర్మాతని, రాజ్యాంగాన్ని అవమాన పరుచుతే, దీనిని చూస్తూ ప్రజలు ఊరుకోరు, తప్పని సరిగా ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు.
అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేస్తూ, రాజ్యాంగాన్ని అమలు చేయాలసిన వారే, అధికారంలొఉండి,రాజ్యాంగంపై,నిర్మాత పై హేళన చేశారు అని విమర్శించారు. ప్రపంచదేశాలు అత్యున్నతంగా భావించే మన రాజ్యాంగం ప్రపంచం లో అతి పెద్ద ప్రజస్వామ్య రాజ్యాంగం అని తెలిపారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని,తన మంత్రి పదవి నిర్వహించే అర్హత కోల్పోయాడని,తక్షణమే రాజీనామా చేయాలి అని చకిలం రాజేశ్వర రావు డిమాండ్ చేశారు.

# లతాస్ బ్యూటీ అకాడమీను ప్రారంభం




* డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్

**జహీరాబాద్ డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా: గురువారం నాడు నిర్వహించిన మల్కాపురం శివకుమార్ చేతుల మీదగా లతాస్ బ్యూటీ అకాడమీ రెండవ బ్రాంచ్ సంగారెడ్డిలో ప్రారంభించారు. లతాస్ బ్యూటీ అకాడమీ జహీరాబాద్ లో గత మూడేళ్లుగా ఎంతగానో అద్భుతంగా ముందుకు వెళుతూ 300 మంది విద్యార్థు లను బ్యూటిషన్ లాగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా కూడా వీలు శిక్షణను కూడా నేర్పించారు. అందుకుగాను మల్కాపురం శివకుమార్. లతాస్ బ్యూటీ హాఫ్ ఫౌండర్ లతా రవికుమార్ ను అభినందిస్తూ సంగారెడ్డిలో నూతనంగా ప్రారంభించిన లతా బ్యూటీ అకాడమీ ఇంకా ఎంతగానో అద్భుతంగా ముందుకు వెళ్లాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా వీరసేవ లింగాయత్ ప్రముఖులు ఇప్పపల్లి నర్సింలు జయప్రకాష్. కొంగ రాజేశ్వర, బుగ్గన్న, మల్లికార్జున్, ప్రశాంత్, సంతోష్. నవీన్, అలాగే మహిళా విభాగం అధ్యక్షులు అరుణ, శారద, వసంత రాణి, పూర్వ విద్యార్థులు ప్రస్తుత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అష్టమ మహామండల పడిపూజ



**చేర్యాల ప్రజాజ్యోతి:** పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి అష్టమ మహామండల పడిపూజ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల- ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని అర్మూర్ కు చెందిన బాల్యంపల్లి సుబ్బారావు గురుస్వామి వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు ఉదయం పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వేదికపై గణపతి, లక్ష్మిదేవి సమేత అయ్యప్పస్వామి ఉత్సవమూర్తులను సాయంత్రం ఆశీనులు గావించి, ప్రత్యేకంగా అలంకరించారు. పడిపూజలో భాగంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. పూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలపించిన భక్తి గీతాల పాటలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మహా మంగళహారతి నివేదన అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షధారులకు ,భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వాతీ నక్షత్ర ఉత్సవం

నవ కళశ అభిషేకం..
సుదర్శన నారసింహ హోమం



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** పుల్లూరు గ్రామం లోని బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది.. నరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరుగుతుంది. అందులో భాగంగా పుల్లూరు బండపై ముందుగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పొడిచేటి రామకృష్ణమా చార్య,పొడిచేటి శ్రీనివాసా చార్యులు,కలకుంట్ల నచికేత, విజయ్ కుమార్, ప్రద్యుమ్న ల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళష అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు.. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహ హోమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సిద్దిపేట కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఐత నాగరాజు దంపతులు,పుల్లూరు గ్రామ నాయకులు ఒగ్గు మురళి, సుధాకర్ ముదిరాజ్, జీకురు పరమేశ్వర్, భక్తులు పాల్గొన్నారు..సందర్బంగా దేవాలయ వంశ పారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ ప్రతి నెలా చివరి వారం లో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందని తెలిపారు.అభిషేకం, నరసింహ హోమం లో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని తెలిపారు.ఈ సందర్బంగా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ నాయకుడు ఒగ్గు మురళి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.

# రాముడే ఆదర్శం, రామ నామమే శాశ్వతం

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**రాయపోల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి** రామ నామమే శాశ్వతమని నమ్మి నిర్వీరామంగా రామకోటి రామరాజు గారు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని వారిని చూడాలని గురువారం నాడు బెంగుళూర్ నుండి సూర్యనారాయణ రావు భక్తుడు వచ్చారు. అనంతరం అద్దాల మందిరంలో కొలువైన సీతారాములను పూజించారు. వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు భద్రాచల సీతారాముల శేష వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు.

# యువతకి ఆదర్శనీయం... కేవల్ కిషన్

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** కమ్యూనిస్టు నేత మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కామ్రేడ్ కేవల్ కిషన్ నేటి యువతరానికి ఆదర్శనియమని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు అన్నారు.కేవల్ కిషన్ 63వ వర్ధంతి సందర్బంగా గురువారం నర్సాపూర్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కేవల్ కిషన్.పెత్తనదార్లకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన వ్యక్తి అని పేర్కొన్నారు.దున్నేవాడికే భూమి కావాలని భూ పోరాటాలు విస్తరంగా నిర్వహించారాని గుర్తుచేశారు.పోరాటాల్లో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ పాలకులకు శత్రువులుగా మారిన కేవలం కిషన్ ను అప్పటి పాలకులు రోడ్డు ప్రమాద రూపంలో హత్యచేశారని అన్నారు.ఆయన చిన్న వయసునుండే ప్రజలకోసం పోరాటాలు నిర్వహించడం నేటి యువతకు ఆదర్శనంగా నిలిచారాని గుర్తుచేశారు.ఆయన స్ఫూర్తిగా నేటి యువత ప్రజలకోసం,సమాజంకోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూషణం, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ క్రీ.శే. శైలజ 4 వ వర్ధంతి

**మోమిన్ పెట్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**
మోమిన్ పేట మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ 4 వ వర్ధంతి సందర్భంగా వారికి నివాలు అర్పించి న మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పద్మావతి పల్లె సీమ హాస్టల్ లో విద్యార్థులకు మోమిన్ పెట్ మండల్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి కలిసి పల్లె సీమ హాస్టల్లో( అనాథ హాస్టల్ లో ) విద్యార్థులకు బెడ్ షీట్స్ పండ్లు పలాలు పంపిణీ చేయడం





జరిగింది . అలాగే మండల కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు ఫలాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ , మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సుభాష్ గౌడ్ మహంత్ స్వామి సోమరం రవి మాజీ వార్డ్ మెంబర్ ఏ రాజ్ పాషా ఏఎంసి డైరెక్టర్ బంటు వెంకటేశం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్ కృష్ణ మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ పటేల్ ఈ వెంకటయ్య మండల ఉపాధ్యక్షుడు హాజీ సీనియర్ నాయకుడు మానేయ్యా సత్యనారాయణ గౌడ్ రమేష్ పటేల్ సురేందర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థపాక శతబ్ది ఉత్సవాలు

### –%సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి )**
బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద అలాగే నిజాంపేట్ రాజధాని స్కూల్ వద్ద భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక శతబ్ది ఉత్సవాలు ఘనంగా




నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ నిజాంపేట్ శాఖ కార్యదర్శి ఆశీ. యాదయ్య అధ్యకత వహించగా సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరమయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సీపీఐ నాయకులు జగన్నాథం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశలోని కాన్పురులో అధికారికంగా ఏర్పాటు చేయడం జరిగింది. సీపీఐ పార్టీది ఘనమైన చరిత్ర అజయమైన చరిత్ర, పెట్టుబడిదారులకు, భూస్వాములకు, దొరలకు, గుండాలకు వితిరేకంగా పోరాడిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీ అని గుర్తు చేశారు. పేదలు, కార్మికులు, కర్మకుల, పక్షాన భారత దేశంలో నిలబడిన ఒకేఒక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. మన దేశానికి స్వాత్రంత్ర రాకముందే బ్రిటిష్ పాలకులు కన్పూర్ లో, మీరట్లో కుట్ర కేసులు 33 మంది కమ్యూనిస్టుపై కేసులు పెట్టి జైలు శిక్ష వీడించారు అని అన్నారు. గతంలో పెట్టుబడిదారులు టాటా, బిర్లాలకు ప్రస్తుతం అధాని, అంబానీ పెట్టుబడిదారి విధానాలకు వెతిరేకంగా పోరాటం చేసిన పార్టీ మన కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. ఈ భారత కమ్యూనిస్ట్ పార్టీ చరిత్ర అంత త్యాగలతో కూడుకున్న చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీది అని అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్రరాజేశ్వరావు , కామ్రేడ్ సుందరయ్య , కామ్రేడ్ అజయ్ ,కామ్రేడ్ బసవ పున్నయ్య , ఇప్పుడు వున్నా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎలాంటి మహా నాయకులు అనేక త్యాగాలు చేశారు అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నీ బంచ్చన్ దొర నీకాళ్లు మొక్కుతా అనే దొరల పెత్తందరుకి వెతిరేకంగా బందుకులు చేతిలో పట్టి పోరాడిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి వుంది అని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని లేకుండా చేయాలనీ పెట్టుబడిదారు, అనేక మంది ప్రయత్నలు చేశారు కానీ కమ్యూనిస్ట్ పార్టీ భూమి, ఆకాశం ఉన్నని రోజు కమ్యూనిస్ట్ పార్టీ అజయంగా ఉంటుంది అని అన్నారు. ఎందుకు అంటే పేద ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యలు వున్నన్ని రోజు కమ్యూనిస్ట్ పార్టీ ఉంటుంది. అలాగే రైతులకు, కార్మికులకు వెతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాను ప్రధాన మంత్రి మోడీ మెడలు వొంచి రైతులు సాధించిన విజయాలు చూస్తే మనకు అర్థం అవుతున్నది పోరాడితే పోయేదిమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని నినాదని సాకారం చేసేవిధంగా పేద ప్రజలని,కార్మికులను కర్షకులను, రైతులను, మహిళలను అనేక సంఘాలను సమీకరించి భవిషత్తు పోరాటాలు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరడం జరిగింది. అనంతరం నిజాంపేటకు సంబందించిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ జగన్నాథం, కామ్రేడ్ వెంకటరమయ్య, కామ్రేడ్ బ్రహ్మానందం, కామ్రేడ్ ఖాసీం, కామ్రేడ్ చెన్నరెడ్డి కి సన్మానం చేయడం జరిగింది అని అన్నారు. ఈ శతబ్ది ఉత్సవల సందర్బంగా నియోజకవర్గం వ్యాప్తంగా వంద మంది సీనియర్ నాయకులు, పోరాటాయోధులకు సీపీఐ ఆధ్వర్యంలో సన్మానం చేయాలి నిర్ణహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాజీ వారు మెంబర్ ఢిల్లేశ్వర్ రావు, వాసు, దుర్గయ్య, మోహన్ రెడ్డి, పరమేష్, జితేందర్,నర్సమ్మ, మల్లమ్మ, పదమ్మ, శారదా, తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ లో వృద్ధి బంక్వ్యాట్ హాల్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బంక్వ్యాట్ నిర్వాహకులు గొట్టిముక్కల గౌతమ్, గుత్తికొండ శంకర్ రావు, గుత్తికొండ మురళి లకు అభినందనలు తెలిపారు.



# పరిగిలో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది
- భూమి కోసం భూక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం చారిత్రక సాయుధ పోరాటం
- భారత కమ్యూనిస్టు పార్టీకి నూరు వసంతాలు
- లాల్ జెండాకు రెడ్ సెల్యూట్ - సిపిఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహ్మద్

**పరిగి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను పరిగి పట్టణ కేంద్రంలో ఎగురవేశారు. ఈ





సందర్భంగా సిపిఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 30వ తేదీన నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయగలరని కోరారు. త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడతామని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగదనులతో నిండిన వారసత్వాన్ని పోరాటాన్ని పునికిపుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు ద్వేషాలకు అతీతంగా కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో జంగయ్య, యాదయ్య, రాంచంద్రయ్య, బస్సప్ప, రాములు, మల్లేష్, యాదగిరి, రామయ్య, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నావంద్గి సొసైటీని అభివృద్ధి పథకంలో ఉంచుతాం

### మూడు కోట్లతో అభివృద్ధి పనులు .. సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి

**బషీరాబాద్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**
నావంద్గి (బషీరాబాద్ ) సొసైటీని అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతామని సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నావంద్గి సొసైటీ కార్యాలయంలో గురువారం రోజు సొసైటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నవాంద్గి సొసైటీ మూడు కోట్ల అభివృద్ధితో గిడ్డంగులు, ఇతర పనులు జరుగుతున్నాయని, సొసైటీ పాలకవర్గం జనవరి నెలలో గడవు ముగిస్తుంది ఇట్టి అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రివర్యులతో ప్రారంభోత్సవాలు చేయించడం జరుగుతుందని అన్నారు. సొసైటీ డైరెక్టర్లు అందరు సహకరించినందుకు ఇంత అభివృద్ధి పనులు చేయగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఎక్మాయి గ్రామానికి చెందిన ఎం లక్ష్మమ్మ నావంద్గి సొసైటీలో






సభ్యురాలుగా ఉండేది గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు, సీఈవో, డైరెక్టర్లు కలిసి గురువారం రోజు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం 6000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈవో బందెప్ప, డైరెక్టర్లు రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ గౌతం, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి గోపాల్, అనసూయ బాయ్ ,సొసైటీ సిబ్బంది వెంకటయ్య ఫారుక్ ,శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగాయి

- –రూ 4కోట్ల 50 లక్షల మేరకు సైబర్ క్రైమ్ నమోదు
- –రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- –ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేస్తాం
- – జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**తాండూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి )**
తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో గత సంవత్సరానికి కంటే కూడ క్రైమ్ రేటు బాగ తగ్గిందని వికారాబాద్ జిల్లా




ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాగాళ్ళ కారంగా రూ 4కోట్ల 50 లక్షల వరకు వ్యక్తిగత ఖాతాల నుండి ప్రజలు పోగొట్టుకున్నట్లు నిర్ధారించామన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం మొబైల్ వాడకం అధికంగా పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు సైతం అదే స్థాయిలో దోచుకునే పనిలో పడ్డారని ఎస్పీ చెప్పారు. మొబైల్ వాడకంలో అవగాహన లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రజలకు బ్యాంకు, ఇతర శాఖలకు చెందిన అధికారులమంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం సేకరించి బ్యాంకు ఖాతాలో నుండి డబ్బులు దోచుకున్నట్లు గుర్తించమన్నారు. ఎంతోమంది అమాయక ప్రజలతో పాటు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు కూడా మోస పోయి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలనుండి డబ్బులు దొంగిలించిన కేసులు అధికమయ్యాయని చెప్పారు. తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలో కూడ చాలామంది సైబర్ నెరగళ్ళ మాయమాటలకు మోసపోవడంతో కోటి రూపాయలకు పైగా ప్రజల డబ్బులు పోయినట్లు నిర్ధారణలో తేలిందన్నారు. ప్రజలు ఎవరైనా సైబర్ నేరగాళ్ళ మాటలకు మోసపోయినట్లు గుర్తించినట్లయితే పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 తగిన సమాచారం ఇవ్వడంతో పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. 2022, 23, 24 సంవత్సరాల కంటే కూడ క్రైమ్ రేటు తగ్గిందని గుర్తు చేశారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు డోరి కేసులు ఈ సంవత్సరం తగ్గాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ద్వారా అనేక గ్రామాలలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించమన్నారు. సర్కిల్ కార్యాలయంలోని పలు ఫైళ్లను ఆయన తనిఖీ చేశారు.
ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, ఎస్సై విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న 1962 సిబ్బంది

**మోమిన్ పెట్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి )**
తెలంగాణ రాష్ట్రము లొ మూగజీవలకు వైద్యం అందించడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రతిష్టాత్మకంగా గత ప్రభుత్వం రాష్ట్ర వాప్తంగా సంచార పశు ఆరోగ్య అంబులెన్సు లను ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధి, గొర్రెల పెంకుపం మేకల పెంపకం గొల్ల కురుమలటకు బాసటగా, ప్రతి ముగ జీవికి సకాలంలో వైద్యం అందించి వాటిని కాపాడడానికి తెలంగాణ రాష్ట్రం వాడి పరిశ్రమ అభివృద్ధిలో దేశంలో ప్రథమ స్థానం నిలిపే విధంగా అట్టహాసంగా చేపట్టిన రైతులకు భరోసానిచ్చే పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. అందులో పనిచేసే సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. వెటర్నరీ డాక్టరు, ఐశ్వర్య, డ్రైవరు, ఒక అటెండర్ ఉంటారు. వారికి నాలుగు నెలల జీతాలు అందడం లేక వారి పూట గడిచే వీలు లేదు. వారి ఇబ్బందులు వర్ణనా రాహితం. జీవీకే యాజమాన్యానికి సకాలంలో నిధులు విడుదల చేసి. సిబ్బందిని ఇబ్బంది కలగకుండా చూడాలని వారి కోరుతున్నారు. గతంలోని వేతనాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నప్పుడు వారు మెరుపు సమ్మెకు దిగి ప్రయత్నంలో అర కొర ఒకటో రెండో నెల జీతాలు వేసి వారిని మభ్యపరిచారు. కానీ ఇప్పటి పరిస్థితి అలాగ లేదు అన్ని నిత్యావసర సరుకులు ధరలు పెరగడం తో. రెక్క ఆడితే డొక్కా ఆడని పరిస్థితి లొ ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని నిధులు విడుదల చేయాలని సిబ్బంది కోరుతున్నారు. మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అప్పుల బాధలు ఎక్కువ అవుతున్నాయి అని సిబ్బంది తెలిపారు.




## పేద ప్రజల కోసం కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**బాలానగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
నిరుపేదల వినియోగం కోసం అల్ అన్సారి సొసైటీ కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే




మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ లో అల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో లో 210 గజాలలో వారి సొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ ను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల పెళ్లిళ్ల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడం నిజంగా హర్షించదగ్గ విషయమని, కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్ సలఉద్దీన్అధ్యక్షులు, ఎండి గౌస్ ఉపాధ్యక్షులు, ఎండి యూసుఫ్, ఎండి ఖలీల్, గోరేమియా, ఎండి నిస్సార్ అహ్మద్, ఎండి ముజీబ్, ఎండి అక్రం పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి

### ఘనంగా నిర్వహించిన శివరామ్ మిత్రమండలి...

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవవర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అనాధ పిల్లలు, వృద్ధులకు శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి, చిన్నపిల్లలకు పండ్లు, పాలు



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ..ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉందని, ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారుఎక్కడ ఉన్నా ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్, శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, సోదరుడు శ్రీనివాస్, నేలపాటి కరుణాకర్, కోటపాటి రమేష్, సోమేపల్లి ఆదినారాయణ, మక్కెన వెంకట్రావు, అక్కినేని సుధాకర్, రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి

### బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి వంగవీటి...

### జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
నిరుపేదల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నిజమైన నాయకుడు వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ కూకట్ పల్లి



కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా గారి 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ మిత్రమండలి కూకట్ పల్లి కాపు సంఘ సభ్యులు, అధ్యక్షుడు మోటే పల్లి భరత్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు, బలహీన వర్గాల కొరకు, ప్రజా సమస్యల కొసం పోరాడి తన ప్రాణాలు సైతం అర్పించిన మహా నాయకుడు అని, రంగా ని ఆదర్శంగా తీసుకొని మనం అందరము పేద ప్రజలకు సేవ చేసే మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, వివిధ పార్టీ నాయకులు, కాలనీవాసులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై కోడిగుడ్లతో దాడి

**బెంగళూరు, డిసెంబర్ 26 :** కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడిపై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అతడిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన సుజిత్ రావు

**మెట్ పల్లి, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :**
నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. గురువారం మెట్ పల్లిలోని తన నివాసంలో సీఎం



సహాయ నిధి చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు 1,00,000 ఒక లక్ష రూపాయల విలువ గల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మహమ్మద్ రహీమ్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, అల్లా బకాష్ తదితరులు ఉన్నారు.

# వివాహ శుభకార్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి (డిసెంబర్ 26)ప్రజా జ్యోతి :**
ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గోపతి వెంకటేశ్వర్లు కుమార్తె అఖిల –



రమేష్ ల వివాహం లక్ష్మీ నృసింహ ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహ శుభకార్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా కరీంనగర్ జిల్లా వాసి అలివేలి రాజు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**



సిద్దిపేట లో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43 రాష్ట్ర మహాసభల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం కు చెందిన అలివేలి రాజు ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు . ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి 2025 సంవత్సరానికి గాను ఇట్టి మహాసభలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉస్మానియ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి నాయకుడు అలివేలి రాజు కి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల కరీంనగర్ జిల్లా ఏబీవీపీ శ్రేణులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన అలివేలి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తగిన కార్యాచరణతో ఉద్యమాలు చేపడతామన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

# సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్ర జెండాది

## బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి

**కరీంనగర్ రూరల్,డిసెంబర్ 26, ప్రజాజ్యోతి,**
తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం బోయిని తిరుపతి మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలలో



అడుగుపెడుతున్న సందర్భంగా మండలంలోని మొగిలిపాలెం పర్లపల్లి కొత్తపెల్లి పోలంపల్లి ఇంద్రనగర్ నుస్తులాపూర్ గ్రామాలలో గ్రామ శాఖ కార్యదర్శుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఎగరవేయడం జరిగింది డిసెంబర్ 26 1925 కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది నేటికీ 99 సంవత్సరాల పూర్తి చేసుకొని 100 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఘనంగా జెండా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శిలు పిట్టల శ్రీనివాసు, సూరం మల్లేశం, మొగిలిపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి, పర్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడెం రమేష్, కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పార్నంది రాజకుమార్, ఇంద్రనగర్ గ్రామ శాఖ, కార్యదర్శి గంగిపల్లి శంకర్, నాయకులు కొలిపాక రమేష్ , లక్ష్మణ్, క్రాంతి కుమార్, ముత్త యేళ్ళస్వామి, కనకం మొండయ్య, మర్రి కొమరయ్య, సరంగం రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు రాగంపేట విద్యార్థి

**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆట్య-పాట్య పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆట్య-పాట్య చాంపియన్ షిప్ రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27 నుండి 29 వరకు జరుగుతాయని వారు తెలిపారు.ఎంపికైన రిత్విక ను పాఠశాలప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస రావు, చొప్పదండి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం

**కోరుట్ల డిసెంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి**
శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు.గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ... భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు.జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిన పార్టీ అని అన్నారు.హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని అన్నారు.5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు సిపిఐ పార్టీ పంచిందన్నారు. ఈ పోరాటపటిమ చరిత్రలో నిలిచిందని గుర్తు చేశారు.1952లో మొదటిస్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్ సభ స్థానంలో పోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలు సాధించబడిందన్నారు. నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం,ఉస్మాన్,ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు,సాంబార్ మహేష్,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీకృష్ణ, సమీర్, గుండేటి పోశెట్టి,దాసరి మనోహర్,ఎస్ కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన

- రేపు కోరుట్ల పట్టణంలో మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం.
- హక్కుల కోసం మొదటిసారి డప్పులు కొడుతున్నం
- జనవరి 3 నుంచి ఫిబ్రవరి 3 వరకు కళానాయకుల కవాతు
- మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలి : మారంపల్లి శ్రీధర్

**కోరుట్ల డిసెంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వెయ్యి గొంతులు లక్ష



డప్పులు మహా ప్రదర్శన కళా నాయకుల కవాతుకు పిలుపునిచ్చారు, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ అధ్యక్షులు బహుజన ఏపూరి సోమన్న నేతృత్వంలో చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగ నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు.
ఈ మేరకు కోరుట్ల అంబేద్కర్ భవన్లో రేపు ఉదయం 11 గంటలకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య కళా నాయకుల సన్నాహక సమావేశం ఉంటుంది అని తెలియజేశారు. కార్యక్రమానికి 1000 గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్, ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి , మాదిగ కళా నాయకుల కవాతు రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ లు పాల్గొంటున్నారు కాబట్టి, కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల అన్ని గ్రామాల కవులు రచయితలు గాయకులు డప్పు కళాబృందాల నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల మాదిగ సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్ ,కోరుట్ల పట్టణ ఇన్చార్జ్ ఎంఆర్పిఎస్ మోర్తాడ్ రాజశేఖర్,కోరుట్ల డివిజన్ ఇంచార్జ్ వినోద్ ,కోరుట్ల మండల ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ శ్రీనివాస్ ,మాదిగ సంఘాల కుల సభ్యులు చిట్యాల మహేష్, చిట్యాల కిరణ్ నితిన్ , కిరణ్ కుమార్, వంశీ, అభిషేక్ , లింగంపల్లి నరేష్,వనతడుపుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ప్రభుత్వంలో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం





నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్,ఎండి చాంద్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,మూల జైపాల్,మిరాజ్, శేహెన్స,షబానా మహమ్మద్,మాసుం ఖాన్,ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,అశ్రఫ్,బషీర్,ఎల్లారెడ్డి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళం అందజేత

**సుల్తానాబాద్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ భాను చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. కరీంనగర్ లో పరీక్షలు రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. వైద్య ఖర్చులకోసం దాదాపు రూపాయలు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయం తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి అప్పటికప్పుడు రూపాయలు 30,000 జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఐల రమేష్ మాట్లాడుతూ కడు పేదరికంలో ఉన్న భానుకు వాకర్ సభ్యులు అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడం అభినందనీయం అన్నారు. వాలీబాల్ క్రీడాకారుడైన భాను తండ్రి చిన్నతనం లోనే చనిపోయాడని, అతని ఆర్థిక పరిస్థితి గమనించి దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని భాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న భాను చికిత్సకు సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన సభ్యులను జిల్లా 33 వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్ రవీందర్ రెడ్డి సుధాకర్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, దూడం లింగమూర్తి, పెగడ పరశురాం, పల్ల సురేష్, అమీరిశెట్టి తిరుపతి, పళ్ళ శ్రీనివాస్ , వల్లాల రాజు, కొమరవెల్లి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, దర్శనాల రామచందర్, నాగమల్ల ప్రశాంత్, వేణు, శ్రీనివాస్, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, యూసుఫ్, కొమరవెల్లి ప్రభాకర్, నిట్టూరు శ్రీనివాస్, పురం రమణ, ఇల్లందుల మల్లేశం, వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణం

## ఉమ్మడి మండలంలో 4 షెల్టర్స్ ఏర్పాటు

## ప్రారంభించిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**జమ్మికుంట, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :**
ఇల్లందకుంట మండల కేంద్రంలో తాత్కాలిక బస్సు షెల్టర్ ను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ ప్రారంభించారు. ఇల్లందకుంట మండలం ఏర్పడి 8 ఏళ్ళు కావస్తున్న ప్రయాణికులకు బస్ షెల్టర్ లేక



ఇబ్బంది పడుతుంటే జమ్మికుంట మండలంలోని అంకుశపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి శివన్న తన తండ్రి జ్ఞాపకర్థం స్వచ్చందంగా బస్సు షెల్టర్ నిర్మాణం చేశారు. దీనితో పాటు జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి, మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు, ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి మొత్తం నాలుగు నిర్మాణం చేశారు..ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, రాష్ట్ర నాయకులు అదర్ సందే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రారంభం

**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో రైతు ఉత్పత్తిదారుల సంస్థను చైర్మన్



రూపిరెడ్డి స్కైలాబ్ సత్యనారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యుల సహాయ సహకారాలతో, పాలకవర్గ సభ్యుల సహకారంతో సంస్థను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సామాగ్రి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, సభ్యులు కొనుగోలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, రైతులు కర్ణాకర్, హనుమయ్య, రఘుపతి రెడ్డి, గంగారాణి, సంధ్యారాణి, ఉదార శ్రీనివాస్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, మండల రఘు, లక్ష్మయ్య, గంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సతీష్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప 10వ వార్షికోత్సవ శోభాయాత్ర

**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలో గల శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో10వ





వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి . ప్రాతఃకాలమున గణపతి పూజ హెూమం , గో పూజ అనంతరం ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు, పంబారట్టు ఉత్సవం జరుపుకున్నారు. తదనంతరం పవిత్రపుణ్యక్షేత్రంకోటిలింగాలలో అయ్యప్పస్వామి కి పంబారట్టు, నది స్నానం ఆచరించి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో పట్టణ పురవీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పెటతుళ్ళులు, భక్తులు,మహిళల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతో పట్టణమంతా శోభయామానంగా యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ చరణాచార్యులు, గురుస్వామి గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ , బత్తిని ప్రశాంత్, పోతు రాజు, బండారి విరమల్లు, ఐట్ల మల్లేశం, స్వాములు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

ఇల్లందు/ డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి) :
పాల్వంచలో పలు శుభకార్యాలకు హాజరై ఇల్లందు మీదుగా హైదరాబాద్ వెళ్తున్న తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ



మంత్రి సీతక్కను గురువారం మండలంలోని బొజ్జాయి గూడెం సమ్మక్క బి సారలమ్మ గద్దెల వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, వడియాల చిట్టిబాబు, ఎస్. కె జానీ, పింగళి నరేష్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

టేకులపల్లి/ డిసెంబర్26, (ప్రజాజ్యోతి) :
టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామంలోని సుబ్బారావు నూతన గృహప్రవేశాన్నికి ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై సుబ్బారావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక పూజాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జారే సమ్మక్క, సీ.హెచ్ శ్రీను, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కణతాల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## దాతలు సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే మట్టా

### రామకృష్ణ భావ ప్రచార పరిషత్ కు 25వేలు వితరణ

సత్తుపల్లి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):
ఈనెల 28,29 తారీకులలో సత్తుపల్లిలో జరుగుతున్న రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ 6వ భక్త సమ్మేళనానికి రు..25 వేల రూపాయలను శారద రెసిడెన్సి,



రామకృష్ణ యోగ సమితి తరపున యోగా మాస్టర్ అయిన చల్లగుండ్ల అప్పారావు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు గురువారం చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే కచ్చితంగా దాతలు సహకార అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు,పులి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు తదితరులున్నారు.

## సుబ్బారావు మృతికి నివాళులర్పించిన మువ్వా

సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి:
మండల పరిధిలో తాళ్ళమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్ళి ఆయన మృతదేహానికి



నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట దొడ్డ రాజేంద్రప్రసాద్,సాయి, కిషోర్ కోటేశ్వరరావు తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి, ఎమ్మెల్యే

సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి:
వేంసూర్ మండల పరిధిలోని,కందుకూరు గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ వైస్



చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి కుమార్తె, కొప్పుల చెన్నారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం రాత్రి నూతన వధూవరులకు వస్త్రాలను బహుకరించినారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, దొడ్డ రాజేంద్రప్రసాద్, సాయి, కోటేశ్వరరావు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహభరిత వాతావరణంలో సిపిఐ శత వసంత వేడుక

### ఎరుపెక్కిన భద్రగిరి.. భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ) :
భద్రాచలం పట్టణంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవ వేడుక గురువారం భద్రాచలంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఎర్రజెండాలు, తోరణాలతో పట్టణ వీధులు అరుణ వర్ణమయ్యాయి. స్థానిక సిపిఐ కార్యాలయంలో, అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన దిమ్మెల వద్ద పార్టీ జెండాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నూరేళ్ల త్యాగాలు, పోరాటాలకు గుర్తుగా కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలో సుమారు 100 మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఐ జిందాబాద్ బాద్ అంటూ పెద్ద పెట్టున చేసిన నినాదాలు, నూరేళ్ల ఉత్సవ ర్యాలీ పలువురుని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు కల్లూరి, రావులపల్లి మాట్లాడుతూ స్వాంతంత్ర్యానికి ముందు 1925వ సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్లో ఆవిర్భవించిందన్నారు. సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఈ నూరేళ్ల



కాలంలో ఎన్నోకష్టాలు, నష్టాలను చవిచూసిందని, ఎర్రని రక్తాన్ని చిందించి ఎందరో ప్రాణ త్యాగాలను చేశారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందన్న వారే దేశానికి ఎర్రజెండాల అవసరం ఉందంటూ బాహాటంగా ప్రకటించడం ఆ పార్టీ పోరాటాలకు ప్రతీక అని చెప్పారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు కనుమరుగై పోయాయని, కానీ సిపిఐ నాటి నుండి నేటి వరకు అదే పంథాలో వంద నెంబర్ పూర్తి చేసుకుందని భావోద్వేగానికి లోనయ్యారు. దేశస్వాతంత్ర సమరంలో పార్టీ తనదైన పాత్ర పోషించి బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి విడిపించేందుకు పోరాటాలు చేశారని, దేశం సిద్ధించిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థానాన్ని భారత్లో విలీనం చేసేందుకు నిజాం సైన్యానికి ముచ్చెమటలు పోయించి విజయం సాధించినట్లు చెప్పారు. ఈ భూమి ఉన్నంత వరకు, సూర్యుడు ఉదయించినంత కాలం ఎర్రజెండా రెపరెపలు మరింత వన్నెను సంతరించుకుంటూన్నారు. ఈ దేశానికి, దేశంలోని ప్రజలకు ఎర్రజెండా ఒక్కటే ప్రత్యామ్నాయం అని, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల నిరంతరం అండగా ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న రాజకీయ నాయకుల మెడలు వంచి సమ సమాజ స్థాపనకు పునరాంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్విఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, కొండబాబు, త్రిమూర్తులు, మహేష్, సాయిలి గంగాధర్, శోభన్, రామారావు, వెంకన్న, శ్రీనివాస్, కిలిమి ఎల్లారెడ్డి, వేణు, రమేష్, కరుణ కుమారి, ఉమాదేవి, జ్యోతి, సుజాత, లక్ష్మీ, యామిని, రామలక్ష్మీ, రామచందర్, సురేష్, మైదిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ..

### లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి: మంత్రి పొంగులేటి

దమ్మపేట/ డిసెంబర్ 26(ప్రజాజ్యోతి) :
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఉమ్మడి



ఖమ్మం జిల్లా లోక్ సభ సభ్యులు రామసహాయం రఘు రామిరెడ్డి,రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలసి మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. తొలుత మండల పరిధిలోని నాచారం, గున్నేపల్లి గ్రామాలలో నిర్మించిన నూతన పంచాయితీ కార్యాలయ భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణ నమూనా శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి పాల్గొని ప్రసంగించారు. పదేళ్ళ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం లో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో సుమారు 20లక్షల గృహాలు నిర్మించామని, ప్రత్యేక రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం తూతుమంత్రంగా ఇళ్ళు నిర్మించిందని మంత్రి విమర్శించారు. ప్రజా పాలనలో నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాల మంజూరు లో కుల,మత,పార్టీల బేషజాలు , ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేని పారదర్శక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందని మంత్రి తెలియజేశారు. తొలి విడతలో



ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో తమ పేరులేదని ఎవ్వరూ కలత చెందవలసిన అవసరం లేదని, ఇందిరమ్మ గృహాల నిర్మాణ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి తెలియజేశారు. గిరిజన ప్రజలు అధికంగా ఉన్న మండలంలో మరిన్ని గృహాలు అధికంగా మంజూరు చేయడానికి మరింత కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, యువజన అధ్యక్షులు కాకా రమేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, శ్రీరాముల ప్రసాద్, నాయకులు యర్రగొర్ల రాధయ్య, కోటగిరి సత్యం బాబు, పర్వతనేని ప్రసాద్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, చామర్తి గోపీ శాస్రీ, రావు రవిశంకర్ (పండు),సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్, పూచి వసంతరావు, నాయుడు శ్రీను తదితరులు ఉన్నారు.

## రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన మట్టా.

సత్తుపల్లి డిసెంబర్26 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల పాకల గూడెం రోడ్ లో మానస్ రక్త పరీక్ష కేంద్రం ను పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ సల్మా ఏర్పాటు చేసుకున్నారు. ఈ రక్త పరీక్ష కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యక్తిగతంగా జీవితాన్ని స్థిరపరచుకునేందుకు,ఎన్నో మార్గాలు ఉ



న్నాయని, అలాంటి మార్గంలో ఇదొక్కటి అని, ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా,ఇలాంటి అవకాశాలు చూసుకొని జీవితంలో స్థిరపడవచ్చు అని అన్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన),కోలగట్ల చెన్నకేశవరావు ,కావేటీ అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, బత్తుల నారాయణ, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, యామాల ముత్యాలరావు, , కొండపల్లి పాల్గొనుడు, పారేపల్లి బాలాజీ, షేక్ సుభాని, నడ్డి రాంబాబు, సోయం వెంకటేశ్వరావు, కోడపాక గాంధీ, కాలసాని నాగేశ్వరరావు, కువరపు శివ, వాడే మల్లేష్, మలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఇటుక బట్టీల అక్రమ సామ్రాజ్యం..

### చెరువు, రిజర్వ్, ఫారెస్ట్ నడుమ గోప్యంగా ఇటుకల తయారీ

- ఫారెస్ట్ ట్రెంచ్ ను మూసివేసి రహస్య రహదారి
- విద్యుత్ చౌర్యానికై ప్రత్యేకంగా స్తంభాలు ఏర్పాటు
- వేల యూనిట్ల విద్యుత్ అక్రమ వినియోగం
- టన్నులకొద్దీ మట్టి, కలప నిల్వలు పక్కదారి
- ఫారెస్ట్, చెరువుల నుండి అక్రమ రవాణా
- 11 ఏళ్లలోపు చిన్నారులతో ఇటుకలు తయారీ
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- **రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్ అధికారుల తీరుపై అనుమానాలు**



**చెరువును కబ్జా చేసి.. రిజర్వ్ ఫారెస్ట్ వనరులను వాడుకుంటూ.. వలస కూలీల శ్రమదోపిడి చేస్తూ.. విచ్చలవిడి విద్యుత్ చౌర్యంతో ఇటుక బట్టీల యజమానులు ఓ అక్రమ సామ్రాజ్యాన్నే నెలకొల్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామా శివారులో ఉన్న ఈ ఇటుక బట్టిలను చూస్తే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. టన్నుల కొద్ది మట్టి, కర్రల నిల్వలు, వేల కొద్దీ యూనిట్ల విద్యుత్ చౌర్యం, పదుల సంఖ్యలో కూలీలు (కొందరు బాల కార్మికు) లతో కలిపి నిర్వహిస్తున్న ఈ అక్రమ కార్యకలాపాలని వీక్షిస్తే మతి భ్రమించిపోవాల్సిందే. ఏ ఒక్క అధికారిక అనుమతులు లేకున్నా, నిబంధనలకు విరుద్ధంగా ఇంతటి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ పైకానికి మోకరిల్లిందా అన్నట్టే ఉంది. గత దశాబ్ద కాలంగా ఇక్కడ అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న.. ఫారెస్ట్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి)
లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామ శివారులో ఉన్న వడ్డే పుల్లయ్య చెరువుశికాన్ని పూడ్చి వీరభద్రం, వెంకటనారాయణ అనే వ్యక్తులు ఇటుకలు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతం పూర్తిగా ఏజెన్సీ లో ఉన్న గిరిజనేతరులు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ తయారీ కేంద్రాలకి



ఎటువంటి అనుమతులు తీసుకోకపోగా.. విచ్చలవిడిగా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకై వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఈ వ్యాపారానికి కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి. కానీ ఏ ఒక్క అనుమతులు నిర్వాహకులకు లేవు. దీనికి తోడు వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ పక్కనే ఉన్న చెరువు నుండి మట్టి, నీళ్లు తోడేసుకుంటున్నారు. వాగులు, ప్రభుత్వ స్థలాలు, అటవీ భూముల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. దీనిపై ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీలు చెల్లించకుండా అంతా తమ జేబులోకే ఈ ప్రబుద్ధులు మళ్లించుకుంటున్నారు. కనీస వేతన చట్టం తో మాకేం పని అంటూ ఉదాసీనతగా వ్యవహరిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.

**ప్రజాజ్యోతి పరిశీలన లోని అంశాలు :**

**అంబ సత్రం భూముల పేరిట ఈ స్థలం లో చలామణి అవుతున్నరు.**

**సుమారు 15 ఎకరాలలో ఈ ఇటుక బట్టీల నిర్వహణ జరుగుతుంది.**

**కానీ అందులో పక్కనే ఉన్న వడ్డే పుల్లయ్య చెరువులో కొంత భాగాన్ని చదును చేసి కార్యకలాపాలు చేపట్టారు.**

**చేరువుపై పంట పొలాల సౌకర్యానికి ఏర్పాటుచేసిన చెక్ డ్యాంలో పూర్తిగా మట్టిని నింపారు.**

**ఈ స్థలానికి పక్కనే అనుకొని ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ వనరులను యధేచ్ఛగా వాడుకుంటున్నారు.**

**రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ అధికారులు ఏర్పాటు చేసిన ట్రెంచ్ ను మూసివేసారు.**

**అక్కడనుండి ఫారెస్ట్ లోనే ఓ అంతర్గత రహదారిని ఏర్పాటు చేశారు.**

**ఈ రహదారి ఇటుక బట్టీల నుండి ఇల్లందు, పాల్వంచ ప్రధాన రహదారికి కలుస్తుంది.**

**అటవీ లోనే కొంత స్థలాన్ని చదును చేసి కూలీలకు కావలసిన కొన్ని కూరగాయ (మిర్చి, వంకాయ)లను పండిస్తున్నారు.**

**వీటితో పాటు ప్రత్యేకంగా కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ చౌర్యానికి శ్రీకారం చుట్టారు.**

**దీంతో సుమారు ఒక సంవత్సర కాలంలో కొన్ని వేల యూనిట్ల వినియోగం జరుగుతోంది.**

**వెయ్యి ఇటుకలు తయారు చేసినందుకు రూ. 600 వందలు మాత్రమే చెల్లించి వలస కూలీల శ్రమను దోపిడీ చేస్తున్నారు.**

**ఇద్దరూ వ్యక్తులు కలిసి ఒక రోజంతా పనిచేస్తేనే ఈ వెయ్యి ఇటుకలు అతి కష్టంగా పూర్తి అవుతుందని అక్కడి కూలీలు పేర్కొన్నారు.**

**దీనికి తోడు 11 యేళ్ళ లోపు పిల్లలు సుమారు 15 మంది ఇక్కడే ఉంటూ కూలి పని చేసుకుంటున్నారు.**

**టన్నుల కొద్దీ అక్రమ మట్టి , కలపను నిల్వలు ఉన్నాయి.**

**ఇవన్నీ అనధికారికంగా ఫారెస్ట్, చెరువుల నుండి అక్రమ రవాణా చేసినవే.**

**వీటి తాలూకుఆనవాళ్లు పరిసర ప్రాంతాలలో కనిపిస్తూ ఉంటాయి.**

జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఇంత వైభోవేతంగా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ అక్రమార్కులు లక్షల రూపాయలు దండుకుంటున్నా.. చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అయితే కొందరి అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా



నడుస్తుందని పరిసరప్రాంతాల వారు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఫారెస్ట్, విద్యుత్, రెవిన్యూ అధికారులు వీరి వద్ద నుండి నెలవారి మామూళ్ళు తీసుకుంటారని ప్రచారం సైతం నడుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు సాగిస్తున్న ఈ అక్రమ వ్యాపార కార్యకలాపాల పైన ఉన్నతస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రూ.15కోట్లు సమీకరించిన స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్

– ఎన్సిడిల కేటాయింపును ఆమోదించిన బోర్డ్ సభ్యులు

**ఖైరతాబాద్,డిసెంబర్26(ప్రజాజ్యోతి)** : నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్ బిఎఫ్ సి)లో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ప్రైవేట్ ప్లేస్మెంట్ ప్రాతిపదికన రూ.15కోట్లు సమీకరించిన మొత్తంలో ఎన్సిడిల కేటాయింపును ఆమోదించినట్లు ప్రకటించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ తన మూలధన నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి,దాని వృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి రూ.5బిలియన్ల నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ (ఎన్సిడిల)ను విజయవంతంగా జారీ చేసినట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. మొత్తం నిధులలో రూ.1.3 బిలియన్లు విజయవంతంగా సేకరించబడ్డాయని, కంపెనీ కార్యకలాపాలను మెరుగుపరచడం, విస్తరించడం కోసం ఈ పెట్టుబడిని వినియోగించి, సామర్థ్యాన్ని పెంచడం, కంపెనీ నిరంతర వృద్ధి పథానికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్సిడిల విజయవంతమైన జారీ తమ వ్యాపార నమూనా, వృద్ధి అవకాశాలపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. తమ వాటాదారులకు, వినియోగదారులకు దీర్ఘకాలిక విలువను అందించడంపై దృష్టి పెడుతున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ ప్లేస్మెంట్ ప్రాతిపదికన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో 50,000 వరకు సెక్యూర్డ్, అన్లిస్టెడ్, అన్రేటెడ్, రీడీమబుల్ ఎన్సిడిలను జారీ చేయడానికి బోర్డు ఆమోదించిందని తెలిపారు.

# విప్రో కో సీఈఓ సుందరరామన్ గణపతిరామన్ కు అరుదైన గౌరవం

- వారు రాసిన ఎంబోస్డ్ ఇంప్రింట్స్ పుస్తకానికి అద్భుతమైన స్పందన



**హైదరాబాద్,డిసెంబర్26(ప్రజాజ్యోతి) :** విప్రో పరిశ్రమ కో సీఈఓ సుందరరామన్ గణపతిరామన్ కు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. వారు రాసిన ఎంబోస్డ్ ఇంప్రింట్స్ పుస్తకానికి ప్రపంచ వ్యాప్తంగా విశేష స్పందన వస్తుందని వారి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందర రామన్ గణపతిరామన్ రాసిన పుస్తకంలో నాయకత్వం, నిర్ణయాలు తీసుకోవడం సంస్థల అభివృద్ధిపై అనేక ప్రతిష్ఠాత్మకమైన ఆలోచనలు ఎంతో మందిని ప్రేరేపిస్తూ కొనసాగుతుందన్నారు. గత వారం విడుదలైన ఈ పుస్తకానికి పరిశ్రమ నాయకులు, ఎగ్జిక్యూటివ్స్, పాఠకుల నుంచి విస్తృతమైన ప్రశంసలు లభిస్తున్నాయని, ఇందులోని ప్రాథమిక జ్ఞానం, కార్యరంగంలో ఉపయోగపడే వ్యూహాలు ఎంతో ప్రశంసించబడుతున్నాయని, అమెజాన్ హాట్ న్యూ రిలీసెస్ లో బిజినెస్ అండ్ ఎకనామిక్ వర్గంలో ఈ పుస్తకం 14వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రచయిత సుందరరామన్ గణపతిరామన్ 30 సంవత్సరాల అనుభవం, పరిశ్రమ ఆటోమేషన్, తయారీ, గ్లోబల్ బిజినెస్ నాయకత్వంలో ఉన్న నైపుణ్యాలపై ఆధారపడి పుస్తక రచన ఉంటుందని, సుందరరామన్ గణపతిరామన్ అనేక ఖండాలవ్యాప్తంగా బహుళ ఫంక్షనల్ టీంలను విజయవంతంగా నడిపించారని, వారి వ్యూహాత్మక దృష్టి అనేక విజయవంతమైన విలీనాలు, పొందుపరచుటలు ప్రపంచవ్యాప్తంగా తయారీ పరిశ్రమల సజీవ అభివృద్ధిని ప్రేరేపించిందని పేర్కొన్నారు. స్వీయ అన్వేషణ వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించే ఈ ఎంబోస్డ్ ఇంప్రింట్స్ ప్రతి ఒక్కరిలో నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపర్చుకోడానికి, స్వయంగా అత్యుత్తమ ప్రతిరూపం కావాలని ఆశిస్తున్న వారు చదవాల్సిన పుస్తకమని పేర్కొన్నారు.

# మద్యం మత్తులో పోలీసులపై వ్యక్తి దాడి

ఎస్సై,కానిస్టేబుల్ కు గాయాలు

ఇన్నోవా వాహనం అద్దం ధ్వంసం



**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** మద్యం మత్తులో ఒక వ్యక్తి పోలీసులపై దాడి చేసి పోలీసు వాహనం అద్దం ధ్వంసం చేసిన సంఘటన చొప్పదండిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మండల శ్రీనివాస్ అనే వ్యక్తి స్థానిక ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న పెళ్లికి హాజరయ్యాడు. మద్యం సేవించి శ్రీనివాస్ గలాటా కు దిగటంతో ఫంక్షన్ కు హాజరు కానున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బందోబస్తు నిమిత్తం అక్కడే ఉన్న కానిస్టేబుల్లు వారించారు. అయినా వినకపోవడంతో అక్కడికి సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ అనూష నిందితున్ని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో శ్రీనివాస్ పోలీసులను దూషిస్తూ దాడికి దిగటంతో ఎస్సై అనూష కు, కానిస్టేబుల్ నరసింహకు గాయాలయ్యాయి. అంతటితో ఆగకుండా పోలీస్ వాహనం ఇన్నోవా పై బండరాయితో దాడి చేయగా వెనకాల అద్దం ధ్వంసం అయింది. నిందితుడు శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అనూష తెలిపారు.

# గ్రూప్ -1అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..



వచ్చే ఏడాది మార్చి నెలలోగా ఫలితాలను కూడా ప్రకటిస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ఇటీవలే ప్రకటించారు. అయితే, రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై స్పష్టత ఇవ్వాలని కొంతమంది అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్–1 పరీక్ష నిర్వహణ విషయంలో ప్రభుత్వానికి అడుగడుగునా అవాంతరాలే ఎదురయ్యాయి. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను వాయిదా చేయాలంటూ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా సింగిల్ బెంచ్ కొట్టివేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ అభ్యర్థులు డివిజనల్ బెంచ్ను ఆశ్రయించినా అదే ఫలితం వచ్చింది. డివిజనల్ బెంచ్ కూడా పరీక్ష నిలిపివేతకు ససేమిరా అని చెప్పేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించింది. చివరి నిమిషంలో అభ్యర్థులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. చివరి నిమిషంలో పరీక్షను నిలిపివేయలేమని, విషయాన్ని హైకోర్టులో తేల్చుకోవాలని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ -1 పరీక్షలకు అడ్డంకులన్నీ తొలగిపోవడంతో అక్టోబర్ 21 %–% 27 తేదీల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తీరా పరీక్షలు జరిగిన తర్వాత ఫలితాలు వాయిదా వేయాలంటూ పిటిషన్లు దాఖలవ్వడం గమనార్హం. మొత్తంగా అడ్డంకులు తొలగిపోవడంతో ఫలితాల ప్రకటనపై టీజీపీఎస్సీ దృష్టిసారించింది. వచ్చే ఏడాది మార్చిలోగా రిజల్ట్స్ వెలువడే అవకాశాలు ఉన్నాయి.

# ఏసుక్రీస్తు రాకతో మానవ జాతికి ఆశీర్వాదలు

## ఆయన ను ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ పాస్టర్ క్రాంతి వర్మ

**జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. క్రిస్మస్ వేడుకల్లో



భాగంగా ఝరాసంగం మండలం కుప్పా నగర్ గ్రామంలో గల మరనాత విశ్వాస సమాజం మందిర ఆవరణలో పాస్టర్ క్రాంతి వర్మ, సంఘస్తుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ క్రాంతి వర్మ మాట్లాడు తూ ఇది కేవలం క్రైస్తవుల పండుగ కాదని ఇది గ్లోబల్ ఫెస్టివల్ భూగ్రహం మీద ఉన్నటువంటి మానవజాతి మొత్తానికి ఇది పండగ అందుకే ఒకరికొకరు హ్యాపీ క్రిస్మస్, మెర్రి క్రిస్మస్ అని చెప్పుకుంటున్నారు. బానిసత్వాన్ని వ్యతిరేకించి మానవులంతా సమానమేనని అందరూ దేవుని పిల్లలే అని నిరూపించడం జరిగింది. ఏసుక్రీస్తు పుట్టాడు లేక జన్మించాడు అని చెప్పడం కంటే ఏసుక్రీస్తు వారు వచ్చారు అంటేనే బాగుంటదని ఎందుకంటే ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉ ఒడెను, వాక్యము దేవుడై యుండెను ఏ వాక్యమైతే దేవుని వద్ద ఉందో ఏ వాక్యం అయితే దేవుడుగా ఉ న్నాడో ఆ వాక్యమే శరీర రూపాన్ని ధరించుకొని కృపా సత్య సంపూర్ణుడుగా యేసుక్రీస్తు మానవ జాతి సంక్షేమం కొరకు వచ్చాడని క్రిస్మస్ అనే పదం క్రిస్టోస్ మాస్ అని రెండు పదాల కలయికని క్రీస్తు అనే పదానికి రక్షకుడు, మాస్ అనే పదానికి పూజించడం అనే అర్థం తో ఉన్న పదాలని ఏసుక్రీస్తు ప్రభువుల వారిని ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. రక్షణ పొంది ఆయనను ఆరాధించడమే నిజమైన క్రిస్మస్, భూలో కానికి ఆయన రాకతో మనిషికి ప్రత్యేక



గుర్తింపు వచ్చి అనేక ఆశీర్వాదాలు దేవుడి ద్వారా మానవజాతి పొందుకున్నదని ఆశీర్వాదం ఏంటంటే ఈ ప్రపంచం మొత్తం మీద ఎవరైతే తనను అంగీకరించి తన ప్రజలుగా చేర్చబడతారో అ ప్రజలన వారి పాపములనుండి ఆయనే రక్షిస్తాడు. ఎవరైతే ఏసు క్రీస్తుకు తన ప్రజలుగా చేర్చ బడతారో వారందరి యొక్క ఆత్మను ఆయన రక్షిస్తాడని తద్వారా మానవ జాతికి ఆత్మ రక్షణ కలిగి మానవజాతి నిత్యజీవం లో ప్రవేశిస్తారు ఏసుక్రీస్తు రాకతో ప్రపంచ చరిత్రను రెండు భాగాలుగా విభజించి క్రీస్తుశకము, క్రీస్తుపూర్వం అనే పదాల ద్వారా ఒక ప్రత్యేక డేట్ ను లిఖించడానికి అవకాశం కలిగిందని ఈరోజు ఒక మనిషి ఎప్పుడు జన్మించాడనే, అంశాలను రికార్డ్ చేయాలి అంటే కచ్చితంగా ఇది ఈ సందర్భంగా ఉపయోగిస్తారు. మానవ జాతికి తనన తన జీవిత కాలమంతా ఉ పయోగించుకోవడానికి రికార్డ్ చేయ బడతానికి వ్యక్తిగత గుర్తింపుని ఏసుక్రీస్తు రాకతో సులభ సాధ్యమైంది ప్రపంచంలో జనాభా లెక్క వచ్చింది. అంతకుముందు మనుషులు జంతువులు పశువులు అన్ని సమానంగానే ఉండేవి ఆయన రాకతో మనిషికి వ్యక్తిగత గుర్తింపు,మానవ జాతికి సమాన విలువను తీసుకొచ్చడు మానవుని యొక్క పాపం, తొలగించి, మానవజాతికి విముక్తి విమోచన కలిగించాడు. అందుకు ప్రతిఫలంగా ఏసుక్రీస్తు చూపినటువంటి మార్గాన్ని అనుసరిస్తూ ఈ లోకంలో ఇతరులకు మాదిరికరంగా ఉందామని అన్నారు. తదనంతరం ఇంకా పెద్దలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వేడుకల్లో మహిళలు వేసినటువంటి కోలాటం, చిన్నపిల్లల నాటకాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ క్రిస్మస్ వేడుకల్లో చర్చ్ లే లీడర్ అలిగే రాములు, సంఘ పెద్దలు కొనాదొడ్డి సంగన్న,మ్యాతారి రామయ్య, అశోక్, బుర్రి సంగప్ప, అలిగే అంద్రయ్య, మ్యాతారి శామయ్య, పాపయ్యా, మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ రవి, సంఘసభ్యులు బాలరాజ్, మొగులన్న, నర్సిములు, యోహాను,విశ్వాసులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఏకం కావాలి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం, బాల నరసింహలి**

**ఘనంగా సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భవోత్సవం**

**ఎరుపు మాయమైన నాగర్ కర్నూల్**

**ఘనంగా ఉత్సవాలు**

**ఆకట్టుకున్న కమ్యూనిస్టుల ర్యాలీ**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ప్రజల సమస్యలు పరిష్కారం చేసే సమయం ఆసన్నమైందని తద్వారా కమ్యూనిస్టులు అందరూ ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నర్సింహా పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ డిసెంబర్ 26 నాటికి సరిగ్గా భారతదేశంలో పురుడు పోసుకొని 100 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు శత జయంతి ఉ త్సవాలు జరుపుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభించిన పార్టీ శ్రేణులు నాయకులు నాగర్ కర్నూల్ పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ నాగర్ కర్నూల్ బస్టాండ్ ఎదురుగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి అధ్యక్షతన వహించగా,సిపిఐ సభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం,బాల నరసింహ హాజరై, ప్రసంగించారు

ఈ సందర్భం,గా ఆయన మాట్లాడుతూ గడిచిన 100 సంవత్సరాలలో భారత రాజకీయ ముఖచిత్రం అనేక వడోదడుకులను ఎదుర్కొందని కులం,మతం, ప్రాంతం,భాష అనేక అంశాలపై ప్రభావితమై దేశంలోని రాజకీయ పార్టీలు అనేక పరిణామాలు సృష్టించాయని కానీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో పురుడుబోసుకున్న తర్వాత నాటినుండి నేటి వరకు నాడు గద్దర్ విప్లవ వీరుల ఉద్యమ పోరాటాల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని దేశ స్వతంత్ర ఉ ద్యమంలో వేలాది మంది అమరులను బలిదానాలు ఇచ్చి రవి అస్తమించని సామ్రాజ్యం అని విర్రవీగిన బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టడం కోసం జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ అగ్ర భాగాన నిలవడం జరిగింది. భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్, రాంప్రసాద్, బిస్మిల్లా ఖాన్,చంద్రశేఖర ఆజాద్ , చంద్ర రాజేశ్వరరావు, రణధీర్, పిసి జోషి, ఇంద్రజిత్ గుప్తా,ఏబీ వర్ధన్, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి



అనేకమంది మార్క్సిస్టు మేధావులు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి తమల జీవితాంత ధారపోశారని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసువులు వాసిన అనేకమంది కమ్యూనిస్టు యోధులకు వాళ్ళు నివాళు లర్పించారు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం 100 సంవత్సరాలు నవ యువకుల్లాగా ముందుకెళు న్నటువంటి ఈ శుభ సందర్భంలో దురదృష్టవశాత్తు 60 సంవత్సరాల క్రితం చీలిపోయిన కమ్యూనిస్టు ఉద్యమం మళ్లీ ఏకతాటిపై కొచ్చి దేశంలో కులం మతం ప్రాంతం పేరుతో విద్వేషాలు జరుగుతున్నటువంటి ఈ తరుణంలో ప్రజలు రక్త మాంసాలలో ధారాబోసి సంపాదించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వాలు అప్పనంగా ప్రవేటు కంపెనీలకు అప్పగిస్తున్నటువంటి ఈ తరుణంలో వాటి రక్షణ కోసం కమ్యూనిస్టులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు 18 సంవత్సరాల యువకులకు ఓటు హక్కు కావాలని బ్యాంకుల జాతీయ కరణ ఆర్టీసీ జాతీయ కరణ సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు స్కాలర్షిప్లు ముసలి వాళ్లకు వృద్ధాప్యదులకు పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలన్నిటికీ శ్రీకారం చుట్టింది కమ్యూనిస్టు పార్టీ ఉ ద్యమం 2004లో యూపీఏ ప్రభుత్వంలో భాగ్యస్వములైన కమ్యూనిస్టు పార్టీలు 62 మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండి 22 మంది మంత్రివర్గ ఇస్తామని యూపీఏ ప్రభుత్వ పెద్దలు చెప్పిన అది కాదని సమాచార హక్కు చట్టాన్ని గృహహింస చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని ఇలా చారిత్రాత్మకమైనటువంటి అనేక ప్రజలకు పోయే కరమైనటువంటి చట్టాలు రావాలని పట్టుబట్టి వాటిని సాధించడం జరిగింది. దేశంలో దున్నేవాడికే భూమి కావాలని స్విచ్ బ్యాంకులో దాచుకున్న బడా బాబుల నల్లధనం అంతా వెలికి తీయాలని పార్లమెంట్లో కలం విప్పింది కమ్యూనిస్టులే అన్నారు ఈ వంద సంవత్సరాల రాజకీయ పోరాట చరిత్రలో 75 సంవత్సరాల స్వతంత్ర భారత పార్లమెంటు వ్యవస్థలో ఎక్కడైనా ఒక్కడైనా కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు అవినీతికి పాల్పడినట్టు ఒక్క ఆరోపణ లేకపోవడమే కమ్యూనిస్టుల నిజాయితీకి దేశభక్తికి నిదర్శనం అనే వారు పేరు ఉన్నారు మారిన కాలానికి అనుకూలంగా కులం మతం మద్యం సోషల్ మీడియా మత్తులో పడి యువకులు నేటి సమాజమంతా సమాజ స్పృహ కోల్పోయి కేరారిజం మోజులో మనకేంటి అయినటువంటి ధోరణిలో వ్యవహరిస్తున్నారని అలాంటి యువతను తట్టి లేపి వారు ఉన్నటువంటి మద్దుల నిధులను వాడికి సామాజిక బాధ్యత వైపు నడిపించే బాధ్యత ఈ దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అభ్యుదయ భావాలపై ఉందని ఈ దేశంలో ఉన్న కమ్యూనిస్టుల్లో పార్టీలను ఏకం కావాలని మావోయిస్టు పార్టీ కూడా ఆయుధాల ద్వారా హింస ద్వారా విప్లవాలు సాధ్యమయ్యే రోజులు పోయాయి కాబట్టి ప్రజల మధ్య ప్రజలకై ప్రజా ఉద్యమాల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ డిసెంబర్ 26 నుండి 2026 డిసెంబర్ 26 వరకు సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా అనేక సెమినార్లు ర్యాలీలు బహిరంగ సభలు అనేక అభ్యుదయ కార్యక్రమాలు శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తారని వారు అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తెలంగాణ ప్రాంతంలో జరిగినటువంటి అనేక చారిత్రాత్మకమైనటువంటి ఉద్యమాలలో సిపిఐ పాత్ర ఎనలేదు అన్నారు 1947 దేశానికి స్వాతంత్రం వస్తే ఆనాడు దేశమంతా త్రివర్ణ పతాకం రేపలాడుతుంటే తెలంగాణ పల్లెల్లో మాత్రం నిజాం రసాకారు బుష్కరుల చేతుల్లో బంధీలయినటువంటి ఈ తెలంగాణ పల్లెల్లో



విముక్తి కోసం నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు యోధుల ఆత్మ బలిదానాలు పది లక్షల ఎకరాల భూమిని పంచి వేలాది గ్రామాలను విముక్తి చేసి తెలంగాణ ప్రాంతాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు ధర్నా మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర వాళ్ళ రాజకీయాలకు లోబడి ఇతర జాతీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుంటే ఒక్క జాతీయ పార్టీగా మొట్టమొదటిసారి ఢిల్లీలో తీర్మానం చేసి ఆనాడు ఉన్న 23 జిల్లాల్లో తెలంగాణ ఇవ్వాలని తీర్మానం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని చెప్పారు ఈ జిల్లాలో పారిశ్రామికంగా వెనుకబడ్డ మహబూబ్నగర్ జిల్లాలో పారిశ్రామిక ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలని జిల్లాలో విద్యావ్యవస్థలో నిర్మించాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అందుకోసం ప్రజలకై వాళ్ళు ఇచ్చిన హామీలను అమలుకై నిత్యం ప్రజల మధ్య ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ మరో రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ గారు కే ఏసయ్య గారు ఆర్ ఇంద్ర గారు పి విజయ గారు ఈర్ల చంద్రమౌళి గారు పార్టీ జిల్లా సమితి నాయకులు శంకర్ గౌడ్ గారు కృష్ణాజి గారు రవీందర్ గారు బొల్లెద్దుల శ్రీనివాస్ గారు శివశంకర్ గారు బండి లక్ష్మీపతి గారు కిరణ్ గారు ప్రేమ్ కుమార్ గారు ఆలేరు అంజి గారు మధు గౌడ్ ,ఖాజా, జి కురుమయ్య, మంగంపేట శీను, శ్రీనివాసులు,శివకుమార్ గారు తుపాకుల వెంకటేష్, మల్లయ్య, గోపాల్, కృష్ణయ్య , కేశవులు, రవీందర్ చారి తదితర నాయకులు పెద్ద ఎత్తున ప్రజాసంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలితో ఉత్తరాది గజగజ

మొదటిపేజీ తరువాయి..

అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్ఫార్మర్లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉ త్తరాఖండ్లోని డెహ్రాడూన్లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని–చక్రతా–ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్–కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టను బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రజల కోసం పనిచేసే వారి ఇళ్లల్లోకి పోలీసులే దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా? అని ఆయన ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా.. ఎప్పుడంటే ఎప్పుడు అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం నిజాయితీ, నిబద్ధతతో కొట్లాడినవాడు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆరాటపడే యోధుడు అని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్బండ వర్గాలకు చేసిన వంచనను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏంటని, అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏందీ? అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఏమైనా బందిపోటా? ఉగ్రవాదా? గజదొంగనా? అని నిలదీశారు. ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభుత్వంలో లేనట్టు కనిపిస్తుంది? నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి? అరెస్టు చేయాలంటే అరెస్ట్ వారెంట్ చూయించండి? ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్లవారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్ళడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యక వాదులందరూ ఖండించాల్సిన అరెస్ట్ ఇది కేతిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తేలేవని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడము ప్రజా పాలనలో కామన్ అయిపోయింది. అరెస్టులతో బెదిరింపులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు ఇది ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, బ్లాక్మెయిల్ దందాలు రాష్ట్రంలో శరమాములైపోయాయి. తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఈ సమయములో ప్రజలంతా ఏకధాటిపై ఉండి అన్యాయం ఎదిరించాల్సిందే. న్యాయం కోసం పోరాడాల్సిందే. ఆ పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు, అరెస్టులు, గొంతు నొక్కడాలు ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. అక్రమ అరెస్టులకు భయపడేది లేదు ప్రజల పక్షాన నిలబడతాం.. నిలదీస్తాం.. కొట్లాడుతాం. అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967